తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
సంపుటి : 2 | సంచిక : 287 | సోమవారం | 17 - 03 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in

# డీకే అరుణ ఇంట్లోకి చొరబడ్డ దుండగుడు!



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
జూబ్లీహిల్స్‌లోని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ ఇంట్లోకి ఓ గుర్తు తెలియని దుండగుడు చొరబడ్డాడు. ఈ ఘటన శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ముఖానికి ముసుగు, చేతులకు గ్లౌజులు ధరించి ఇంట్లోకి ప్రవేశించిన అగంతకుడు ఇంట్లో కిచెన్, హాల్ సీసీ కెమెరాలు ఆఫ్ చేశాడు. గంటన్నరపాటు ఇంట్లో కలియతిరిగాడు. అయితే కిచెన్ విండో నుంచి అగంతకుడు ఇంట్లోకి దూరినట్లు తెలిసింది. అయితే, దుండగుడు వచ్చిన సమయంలో డీకే అరుణ ఇంట్లో లేకపోవడం ప్రమాదమే తప్పింది. మరోవైపు, డీకే అరుణ ఇంట్లో ఎలాంటి దొంగతనం జరగకపోవడంపై కుట్రకోణం దాగి ఉందని డీకే అరుణ కుటుంబ సభ్యుల అనుమానం వ్యక్తం చేశారు. దీంతో డీకే అరుణ సిబ్బంది పోలీసులకు.. ■ మిగతా 6లో..





## హైదరాబాద్‌తో సమానంగా
# వరంగల్ అభివృద్ధి

- పేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం
- ఆర్థిక వనరులు పెంచి పేదలకు అండగా నిలుస్తాం
- సంక్షేమ పథకాల అమలులో రాజీపడేదేలేదు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు :**
హైదరాబాద్‌తో సమానంగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఓరుగల్లు తెలంగాణ చరిత్రలో విశిష్ట స్థానం కలిగిన ప్రాంతమని, ప్రత్యేకంగా ఉద్యమ సమయంలో ఉమ్మడి జిల్లా ప్రజలు, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. వరంగల్ నగర అభివృద్ధి కోసం రూ. 6500 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మౌలిక వసతుల కల్పనకు ఈ నిధులను వినియోగించనున్నట్టు చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం వరంగల్‌కు విమానాశ్రయం తెచ్చామని, అలాగే కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు కోసం కృషి కొనసాగుతోందని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శివునిపల్లి గ్రామం నుంచి ముఖ్యమంత్రి వర్చువల్‌గా శ్రీకారం చుట్టారు. మహిళాశక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు.. ■ మిగతా 3లో..



# మండుతున్న ఎండలు..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సాధారణం కంటే 3.3 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటోంది. కాగా.. వచ్చే పది రోజుల్లో తెలంగాణలో కాస్త భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడబోతున్నట్టు తెలంగాణ వాతావరణ నిపుణలు చెప్తున్నారు. ఈ నేఫథ్యంలోనే.. తెలంగాణ వెదర్‌మెన్ కీలక అప్డేట్ ఇచ్చాడు. మార్చి 19 వరకు వేడిగాలులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. అయితే.. మార్చి 20 నుంచి 24 తేదీల్లో మాత్రం రాష్ట్రంలో అకాల వర్షాలు కురిస్తాయని హెచ్చరించాడు. అవి కూడా బలమైన ఉరుములతో కూడిన అకాల వర్షాలు కురుస్తాయని స్పష్టం చేశాడు. ఈ వాతావరణం ఎప్పటికప్పుడు మారుతుందని కూడా పేర్కొన్నారు. అయితే మార్చి 20 తర్వాత మాత్రం రైతులు కాస్త జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ వెదర్ మెన్ సూచించాడు.

# కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్!

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై కేంద్ర మంత్రి , తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఆదివారం కిషన్‌రెడ్డి మాట్లాడారు. శాసన సభ సమావేశాలు అత్యంత హుందాగా జరగాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పుణ్యమా అంటూ భాషా మారిందని విమర్శించారు. దాన్ని రేవంత్ రెడ్డి కొనసాగిస్తూ డొక్కా చిరుస్తా, తొక్కి పడేస్తా, అంతు చూస్తా అంటూ కొత్త బాషాకు తెర లేపారని కిషన్‌రెడ్డి సెటైర్లు గుప్పించారు. గతంలో అసెంబ్లీ సమావేశాలు 60 రోజులు జరిగేవని...ఇప్పుడు 20 రోజులు జరిగే పరిస్థితి లేదని కిషన్‌రెడ్డి చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై రేవంత్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని అన్నారు. బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలపై పార్టీలో చర్చిస్తామని అన్నారు. గత కొద్ది రోజులుగా తాను కూడా రాజాసింగ్ వ్యాఖ్యలను గమనిస్తున్నానని.. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. డీ లిమిటేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వంపై కొన్ని పార్టీలు పనికి మాలిన ప్రచారం చేయడం తప్ప ఏం లేదని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.





## ఉగాది బాల పురస్కారం అందుకున్న
# బొల్లెపాక నిక్షిప్త

*-భరత నాట్యంలో ప్రతిభ చాటిన చిన్నారి నిక్షిప్త*

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**
హన్మకొండ జిల్లాలోని తాటికాయల గ్రామానికి చెందిన బొల్లెపాక మేరీల నర్సయ్య దంపతుల కూతురు భరత నాట్యంలో తన ప్రతిభను నిరూపించుకున్న చిన్నారి బొల్లెపాక నిక్షిప్త ప్రతిష్ఠాత్మక "ఉగాది బాల పురస్కారం" అందుకుంది. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన భారత్ ఆర్ట్స్ అకాడమీ కార్యక్రమంలో ఈ అవార్డును ఆమెకు ప్రదానం చేశారు.

**అద్భుత నృత్య ప్రదర్శన చేసిన నిక్షిప్త**

బొల్లెపాక నిక్షిప్త గురువు డాక్టర్ కావ్యా పటేల్ శిక్షణలో లీక్షిత డాన్స్ అకాడమీ ద్వారా శాస్త్రీయ నృత్యంలో తన ప్రతిభను చాటుకుంది. ఉగాది పురస్కార వేడుకల్లో ఆమె శాస్త్రీయ నృత్యంతో పాటు ఫోక్ డాన్స్, వెస్ట్రన్ డాన్స్ కూడా ప్రదర్శించింది.

**భారత్ ఆర్ట్స్ అకాడమీ ప్రశంసలు**

బొల్లెపాక నిక్షిప్త ప్రతిభను అభినందిస్తూ భారత్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు లలిత ప్రత్యేకంగా ప్రశంసించారు. చిన్న వయస్సులోనే విభిన్న నృత్య శైలులను అలవోకగా ప్రదర్శించగల నిక్షిప్త భవిష్య త్తులో గొప్ప కళాకారిణిగా ఎదుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. నృత్య రంగంలో మరిన్ని విజయాల కోసం ఉగాది పురస్కారం సాధించిన నిక్షిప్తకు కుటుంబ సభ్యులు, గురువు, డాన్స్ అకాడమీ సభ్యులు అభినందనలు తెలిపారు. నిక్షిప్త భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని అవార్డులు అందుకోవాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.



## స్టేషన్ కాంగ్రెస్‌లో
# సంక్షోభం..

**రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మౌనం ?**

- మీనాక్షి నటరాజన్ నిర్ణయాలు మాటలకే పరిమితమా ?
- మొదటి నుండి పార్టీలో పని చేస్తున్న నాయకులకు దక్కని గౌరవం
- స్టేషన్ ఘనపూర్ సిఎం సభకు పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఇందిరకు అందని ఆహ్వానం ..!
- సింగపురం ఇందిరకు సముచిత స్థానం కల్పించకపోవడంతో షాక్ గురవుతున్న కార్యకర్తలు
- కడియం శ్రీహరి 'తనయ'కి లైన్ క్లియర్ చేస్తున్నారా ?

**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పార్టీలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అయితే, పార్టీకి అసలు పని చేసిన వాళ్లకా, లేక కొత్తగా వచ్చిన వారికా ప్రాధాన్యత అన్నది.. తాజా రాజకీయ వివాదంగా మారింది. ముఖ్యంగా స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్‌లో అంతర్గత కలహాలు తలెత్తుతున్నాయి..

■ మిగతా 7లో..

# బీఆర్ఎస్ లక్షా 62వేల ఉద్యోగాలు ఇచ్చింది

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షా 62 వేల ఉద్యోగాలు ఇచ్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తేల్చిచెప్పారు. శాఖల వారీగా లెక్కలు చెప్పేందుకు నేను సిద్ధం. దమ్ముంటే అసెంబ్లీలో చర్చ పెట్టు అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి చెప్పిండు. ఐయామ్ రెడీ.. ఉద్యోగాల భర్తీపై ఒక రోజు అసెంబ్లీలో చర్చ పెట్టు. ఒక లక్షా 62 వేల ఉద్యోగాలు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చింది. డిపార్ట్‌మెంట్ల వారిగా లెక్క చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నా. కేసీఆర్ సాధించిన గొప్ప విజయం 95 శాతం లోకల్ రిజర్వేషన్లు. ఇవాళ గ్రూప్-1, 2, 3 పోస్టుల భర్తీలో అచ్చంగా తెలంగాణ పిల్లలకు ఉద్యోగాలు వస్తున్నాయంటే అది బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఫలితం. కేసీఆర్ దూరదృష్టితో చేసిన ఫలితం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇవాళ నువ్వు 57 వేల ఉద్యోగాలు ఇచ్చిన అంటవు. అసలు నువ్వు ఇచ్చింది ఆరేడు వేలు మించదు. కేవలం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు ఇచ్చిండు.. ఉద్యోగాల కల్పన విషయంలో రేవంత్ రెడ్డి బోగస్ మాటలు మాట్లాడుతున్నరు. నువ్వు, రాహుల్ గాంధీ అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీకి వెళ్లి తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. మరి ఏమయ్యాయి ఈ రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు. ఈ రాష్ట్ర నిరుద్యోగ యువతకు క్షమాపణ చెప్పాలి. నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రియాంక గాంధీతో చెప్పించి ఎగ్గొట్టినందుకు క్షమాపణ చెప్పు. జాబ్ క్యాలెండర్‌ను జాబ్ లెస్ క్యాలెండర్‌గా మార్చినవ్. ఇందుకు నిరుద్యోగ యువతకు



క్షమాపణ చెప్పు. ఉద్యోగ నియామక పరీక్షలు వాయిదా వేయమని కోరితే నిరుద్యోగుల వీపులు కమిలేలా పోలీసులతో కొట్టించావు కదా..? ఇదేనా నీ ప్రజాపాలన. ఇప్పుడు నువ్వు, రాహుల్ గాంధీ అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీకి వెళ్దాం పదా.. గన్‌మెన్లు లేకుండా వెళ్లు.. ఎవరి వీపులు పగులగొడుతారో తెలుస్తది. నిరుద్యోగ యువతను ధర్నాలు చేస్తే, నిన్ను ప్రశ్నిస్తే కోచింగ్ సెంటర్ల ఏజెంట్లు అని అవమానపరిచావు రేవంత్ రెడ్డి. ఉస్మానియా యూనివర్సిటీలో నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు లేదా? వందేళ్ల ఓయూలో ఇలాంటి ఆంక్షలు ఎన్నడూ లేవు. ఇది ఇందిరమ్మ రాజ్యమా, ఎమర్జెన్సీ పాలనా? అని హరీశ్‌రావు నిలదీశారు.



## పోలీస్ శాఖకు అన్ని విధాలా
# సహకారం అందిస్తాం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణ పోలీస్ శాఖకు అన్ని విధాలుగా సహకారం అందిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతిభద్రల కోసం అహర్నిలు కృషి చేస్తున్న పోలీస్ శాఖ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందన్నారు. పోలీస్ శాఖ అంటే నిత్యం ఒత్తిడితో కూడిన ఉద్యోగమని ఆ ఒత్తిడిని జయించేందుకు క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడుతాయని తెలిపారు.

# గ్రూప్-1 అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాలి..



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

గ్రూప్-1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గ్రూప్-1, 2, 3 పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో 11 విశ్వవిద్యాలయాల విద్యార్థులు ప్రతినిధులు ఆదివారం నాడు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి చర్చించారు. తాము వ్యక్తపరుస్తున్న అనుమానాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, శాసన మండలిలో ఈ అంశాన్ని లేవనిత్తాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. పేపర్ల మూల్యాంకనంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని విద్యార్థులు తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. ట్రాన్స్‌లేషన్ సమస్య వల్ల ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజ్ లెక్చరర్లు సరిగ్గా మూల్యాంకనం చేయలేక పోయారని, తద్వారా మార్కుల్లో వ్యత్యాసాలు ఏర్పడ్డాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గ్రూప్ 1 పరీక్షల్లో ప్రిలిమ్స్‌కి ఒక హాల్ టికెట్ నంబరు, మెయిన్స్‌కి మరొక హాల్ టికెట్ నంబరు కేటాయించడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావించారు. అదే విధంగా, ఇటీవల పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో దాదాపు 13 వేల మంది అభ్య ర్థుల ఫలితాలు వెల్లడించలేదని, ఏ కారణం చేత ఆ 13 వేల మందిని ఇన్‌వ్యాలిడ్‌గా ప్రకటించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ సత్య, గౌతమ్, విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు డా. ఎల్చాల దత్తాత్రేయ, బొడ్డుపల్లి లింగం, అశోక్ యాదవ్, మంథని మధు, కేయూ నుండి శరత్ గౌడ్, గ్రూప్ 1 అభ్యర్థులు సింధు రెడ్డి, అనూష, సత్యవతి, రవీందర్ రాథోడ్, క్రాంతికిరణ్ పాల్గొన్నారు.



## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**నల్లగొండ, తెలంగాణ ముచ్చట్లు :**

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. రైతులతో మాట్లాడి సాగునీటి ఇబ్బందులు, పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి బాధ్యత లేదు. సాగు నీరు అందక పచ్చని పంట పొలాలు కండ్ల ముందే ఎండిపోయి రైతన్న తల్లడిల్లుతుంటే కాంగ్రెస్ సర్కార్ మొద్దు నిద్ర పోతుందని ధ్వజమెత్తారు. రైతులు కష్టపడి పంటలు పండిస్తుంటే సాగునీళ్లు లేక, కరెంటు లేక రైతుల పొలాలు ఎండుతున్నాయి. పశువులకు మేతగా మారుతున్నాయి, రాష్ట్రంలో అనేక సమస్యలతో రైతులు సతమతం అవుతున్నారు. కళ్ల ముందే ఎండిపోతున్న పంట పొలాలను రైతులు కాపాడు కోలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో పాడి పంటలతో సంతోషంగా ఉన్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బీడు భూములుగా మార్చిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులు తమ పంటలను తామే,కాల్చుకునే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టపరిహారం ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు. స్పష్టమైన కారణం లేకుండా జగదీశ్ రెడ్డిపై వేటు హేయమైన చర్య అని చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. జగదీశ్ రెడ్డి గొంతు నొక్కి ఏదో సాధిస్తామంటే అది సర్కార్ పిచ్చి ఆలోచన మాత్రమే. తెలంగాణ సమాజం అంతా చూస్తోంది%ా% ప్రజాక్షేత్రంలో ప్రతిదానికీ ప్రభుత్వం సమాధానం చెప్పాల్పిందే. రేవంత్ రెడ్డి మాటలు జుగుప్సాకరంగా ఉన్నాయి. ముఖ్యమంత్రి హోదాను దిగజార్చేలా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు. కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. మైక్‌ల ముందు మాటలు మాట్లాడనంత ఈజీ కాదు పరిపాలన చేయడం. తెలంగాణ కోసం మరణానికి సిద్ధపడిన కేసీఆర్ చావు కోరుకునే నీచ బుద్ధి కలిగిన కుసంస్కారి వైన నీ మొహం చూడటానికి కేసీఆర్ అసెంబ్లీ రావాలా..? నీ చేతకాని పరిపాలన,మీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికి కేసీఆర్ సైనికులుగా మేము సరిపోతాం.. త్వరలోనే ప్రజలు నిన్ను తరిమికొట్టడం ఖాయం అని మాజీ ఎమ్మెల్యే లింగయ్య హెచ్చరించారు.




## మార్చి 24 - 25న జాతీయ బ్యాంకుల సమ్మె

**హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు :**

బ్యాంకు ఉద్యోగులు తమ డిమాండ్లు నెరవేర్చాలని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్స్ జరిగిన చర్చలు విఫలమయ్యాయని బ్యాంకు యూనియన్లు తెలిపాయి. దీంతో ప్రణాళిక ప్రకారం మార్చి 24- 25 తేదీల్లో యథావిధిగా సమ్మె జరుగుతుందని స్పష్టం చేశాయి. ఐబీఏతో జరిగిన సమావేశంలో అన్ని కేడర్లలో నియామకాలు, ఐదు రోజుల పని దినాలు వంటి సమస్యల్ని యూఎఫ్ బీయూ సభ్యులు లేవనెత్తారు. వీటిపై జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఈ సమస్యలపై ఎటువంటి పరిష్కారం లభించలేదని.. అందుకే ముందు ప్రకటించినట్లు గానే రెండు రోజుల పాటు సమ్మె ఉంటుందని తెలిపారు.

## గ్రీన్ కార్డు ఉన్నంత మాత్రాన శాశ్వత నివాసం వచ్చినట్టు కాదు

- **అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్**
- **గ్రీన్ కార్డు వచ్చినంత మాత్రాన ఎల్లకాలం అమెరికాలో ఉండే హక్కు ఉండదన్న వాన్స్**
- **ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశమని వ్యాఖ్య**
- **తమలో ఎవరిని విలీనం చేసుకోవాలో అమెరికన్లు నిర్ణయిస్తారన్న వాన్స్**

**అమెరికా, తెలంగాణ ముచ్చట్లు :**

అమెరికాకు వెళ్లే ప్రతి ఒక్కరి కల అక్కడి గ్రీన్ కార్డు సాధించడమే. గ్రీన్ కార్డు వస్తే అమెరికా పౌరసత్వం లభిస్తుంది. దీంతో, అమెరికా పౌరులుగా అక్కడే సెటిల్ కావచ్చు. అయితే, అమెరికా గ్రీన్ కార్డుపై ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గ్రీన్ కార్డు పొందినంత మాత్రాన ఎల్లకాలం ఇక్కడ ఉండపోయే హక్కు ఉండదని చెప్పారు. ఇది వాక్ స్వాతంత్ర్యానికి సంబంధించిన అంశం కాదని... దేశ భద్రతకు సంబంధించిన అంశమని అన్నారు. అమెరికా పౌరులుగా తమలో ఎవరిని విలీనం చేసుకోవాలో అమెరికన్లు నిర్ణయిస్తారని చెప్పారు. అమెరికా చట్టాల ప్రకారం గ్రీన్ కార్డు పొందిన వ్యక్తి నుంచి కొన్ని సందర్భాల్లో దాన్ని తిరిగి తీసుకోవచ్చు. సుదీర్ఘకాలం అమెరికాలో లేకపోయినా, నేరాలకు పాల్పడినా, వలస నిబంధనలు పాటించడంలో విఫలమైనా గ్రీన్ కార్డును వెనక్కి తీసుకునే అవకాశం ఉంది.

## ఓటర్, ఆధార్ లింకింగ్‌పై 18న కీలక సమావేశం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

ఓటర్, ఆధార్ లింకింగ్‌పై ఈసీ కీలక ప్రకటన చేసింది. ఓటరు గుర్తింపు కార్డులను ఆధార్‌తో అనుసంధానించే విషయంపై చర్చించడానికి మార్చి 18న సీఈసీ జ్ఞానేష్ కుమార్ కీలక భేటీ ఏర్పాటు చేశారు. ఓటర్ల జాబితా, ఎన్నికల గుర్తింపు కార్డుకు సంబంధించిన నంబర్లలో జరుగుతున్న అక్రమాలపై ప్రతిపక్షాలు ఆందోళన చేస్తున్నాయి. అలాగే ఈసీ ఇటీవల కాలంలో విడుదల చేసిన మూడు ప్రకటనలపై చర్చ చేయాలని కోరారు.

## కేసీఆర్‌ను సీఎం చేసే దాకా.. పోటీ పడి పని చేస్తాం




**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

ఈ రాష్ట్రానికి శనిలాంటి సీఎం రేవంత్ రెడ్డిని దించేదాకా.. కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసేదాకా నేను, కేటీఆర్ పోటీ పడి పని చేస్తామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తేల్చిచెప్పారు. మా మధ్య ఎలాంటి కుమ్ములాటలు లేవు అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. ప్రతిపక్ష పదవి కోసం నేను కేటీఆర్ కొట్లాడుతున్నామట. మేం ఉద్యమకారులం. కేసీఆర్ ఆదేశాలతోని మంత్రి పదవికి రాజీనామా చేశాను. రెండుసార్లు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశాను. కేసీఆర్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే క్రమశిక్షణ గల కార్యకర్తలం మేమిద్దరం. నీకు అలవాటు.. కాంగ్రెస్ పార్టీలో చేరి ఒక్కొక్కరిని తొక్కుకుంటూ, సీనియర్ల మీద సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టి.. రూ. 50 కోట్లకు పదవి కొనుక్కున్నవ్. ఈ విషయం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పిందే అని హరీశ్‌రావు గుర్తు చేశారు. అడ్డదారిన, దొడ్డిదారిన పదవులను కొనుక్కోవడం నీకు అలవాటు రేవంత్ రెడ్డి. మాకు అలవాటు లేదు. మేమిద్దరం పోటీ పడుతాం.. శనిలా ఈ రాష్ట్రానికి పట్టిన నీ పీడను తొలగించడానికి, నిన్ను దించడానికి పోటీ పడుతాం. పదవుల కోసం పోటీ పడం. ఈ రాష్ట్ర ప్రజలకు మేలు చేయడం కోసం, న్యాయం చేయడం కోసం, నీవు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేదానికి పోటీ పడుతాం. నీ ముక్కు పిండి మహాలక్ష్మి పథకం కింద 2500 ఇప్పించేందుకు నీ వెంట పడుతం. రైతు రుణమాఫీ పూర్తయ్యేదాక నీ వెంట పడుతాం. రైతుబంధు వేసే దాకా పోటీ పడి నీ వెంట పడుతాం. మాకు కుమ్ములాటలు లేవు.. దింపుడుకళ్లం ఆశలు పెట్టుకోకు. వి ఆల్ ఆర్ వన్.. బీఆర్ఎస్ నాయకులది, కార్యకర్తలది ఒకే మాట, ఒకే బాట.. మా మాట కేసీఆర్ మాట.. మా బాట కేసీఆర్ బాట. మా అందరి ఆశయం తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయడమే. నువ్వు దింపుడకళ్లం ఆశలు పెట్టుకోకు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. స్టేట్ ఫ్యూచర్ గురించి ఆలోచించేవాడివి ఇలాంటి పనులు చేయవు. ఇలాంటి వెకిలి మాటలు మాట్లాడవు. కమీషన్ల కోసం బిల్లులు ఇస్తివి. కానీ మెయింటెన్సెన్‌కు డబ్బులు ఇవ్వక పంటలు ఎండబెడుతున్నవ్. ఇదేనా స్టేట్ ఫ్యూచర్. ఇదేనా నీకుండే బాధ్యత. స్టేట్ ఫ్యూచర్ పట్ల కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి బాధ్యత ఉంది. తలసరి ఆదాయంలో, విద్యుత్ వినియోగంలో, వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణను నంబర్ వన్ చేశాం. ప్రతి ఇంటికి తాగునీరు అందించి దేశానికి ఆదర్శంగా నిలిచాం. మాకు స్టేట్ ఫ్యూచర్ పట్ల బాధ్యత ఉంది కాబట్టి మేం పని చేశాం. మీకు బాధ్యత లేదు కనుక అగ్గిపెట్టెల్లాగా ప్రాజెక్టులు కూలిపోతున్నయ్, నీ నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండిపోతున్నయ్, రైతుల, చేనేత, ఆటో కార్మికులు రోజుకు ఒకరు పిట్టల్లా రాలిపోతున్నారు.. అన్ని చిల్లర మాటలు మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

## అధికార పార్టీకి తొత్తులుగా పనిచేస్తున్న నర్సంపేట పోలీసులు?



**దుగ్గొండి, తెలంగాణ ముచ్చట్లు :**

నర్సంపేట నియోజకవర్గంలో అధికార పార్టీకి పోలీసులు తొత్తులుగా ప్రవర్తిస్తూ ప్రతిపక్ష కార్యకర్త లపై విచక్షణారహితంగా లాఠీ చార్జి చేయడాన్ని మాజీ పెద్ద సుదర్శన్ రెడ్డి ఖండించారు. ఆదివారం గిర్నిబావి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 15వ తేదీన కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి జాతర సందర్భంగా సెంటర్లో ఎటువంటి హెచ్చరికలు లేకుండా ఆయుధాలను లోడ్ చేస్తూ వాటర్ కెనాన్ ప్రదర్శిస్తూ భక్తులను, ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. ఎలాంటి హెచ్చరికలు లేకుండా ఏకపక్షంగా తమ కార్యకర్తలపై లాఠీ ప్రయోగించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకో వాలని వరంగల్ సీపీ సంప్రీత్ సింగ్‌ను డిమాండ్ చేశారు. పోలీసులలు అత్యుత్సాహంతో అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీలను ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. అఖిలపక్ష సమావేశంలో పోలీస్ డిపార్ట్‌మెంట్ నిర్ణయించిన సమయానికి తమ ప్రభలను తరలించామని కావాలనే అధికార పార్టీకి చెందిన ప్రభ లను ముందుగా తరలించి పోలీసులు తమ కార్యకర్తలను రెచ్చగొట్టార న్నారు. ఈ ఘటనకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని సీపీని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినే రాజేశ్వర రావు, జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్న మొగిలి, క్లస్టర్ ఇంచార్జ్ కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, మెరుగు రాంబాబు, శంకేష్ కమలాకర్, పిండి కుమార స్వామి, సింగతి రాజన్న, గుడిపల్లి జనార్ధన్ రెడ్డి, తిరుపతిరెడ్డి, ఉమేష్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఈనెల 19న భూమి మీదికి రానున్న సునీతా విలియమ్స్?



**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు :**

అంతరిక్షంలో చిక్కుకు పోయిన వ్యోమగాములు వ్యోమగాములు సునీతా విలియమ్స్, బారీ బుచ్ విల్‌మోర్ భూమిపైకి తిరిగి రాబోతున్నారు. నాసా ప్రకారం.. భూమి మీదకు ఈ నెల 19, 20 తేదీల్లో తిరిగి రావొచ్చునని స్పష్టం చేసింది. 10 నెలలుగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉంటున్న ఈ ఇద్దరు వ్యోమగాములు ఎట్టకేలకు భూమిపైకి వచ్చేందుకు రెడీ అవుతున్నారు. గత కొన్నినెలల క్రితమే 58 ఏళ్ల సునీతా విలియమ్స్, 61 ఏళ్ల విల్‌మోర్ బోయింగ్ స్టార్‌లైనర్ అంతరిక్షనౌకలో అంతరిక్షానికి పయనమైయ్యారు. కొత్త వ్యోమనౌక పనితీరును పరిశీలించేందుకు సునీతా, విల్‌మోర్ స్పేస్‌కు వెళ్లారు. కానీ, ఊహించని పరిణా మాలతో జూన్ 5న ఫ్లోరిడాలో టేకాఫ్ అయిన వెంటనే సాంకేతిక సమస్యలు తలెత్తాయి. నాసా అధికారులు ఈ సాంకేతిక సమస్యలను అర్థం చేసుకునేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. కానీ, ఫలితం శూన్యం.. చేసేది ఏమిలేక వ్యోమగాములను అంతరిక్ష నౌకలోనే వదిలేసి స్టార్‌లైనర్ సెప్టెంబర్ 7, 2024న భూమిపైకి తిరిగి వచ్చింది. ఆ పరిస్థితుల్లో భూమిపైకి ఇద్దరు వ్యోమగాములను తీసుకురావడం ప్రమాద కరమని నాసా భావించింది. ఆ తర్వాత విల్‌మోర్, సునీత విలియమ్స్ ఇద్దరూ అంతరిక్షంలోనే ఉండిపో వాల్సి వచ్చింది. ముందుగా స్పేస్ ఎక్స్ డ్రాగన్ ద్వారా వారిద్దరిని భూమిపైకి తీసుకురావాలని భావించారు. అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ వీరిని వెనక్కి తీసుకొచ్చే బాధ్యతను స్పేస్‌ఎక్స్ అధినేత ఎలన్ మస్క్‌కు అప్పగించారు. నాసా ప్రకారం.. సునీతా, విల్ మోర్ ఈ నెల 19, 20 తేదీల్లో భూమిపైకి తిరిగి రావచ్చు.


తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

# విద్యార్థులపై ఇలాంటి చర్యలా..?



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

ఉస్మానియా యూనివర్సిటీలో ఆంక్షల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలకు నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలపై కేటీఆర్ స్పందించారు. ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపణలు చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారెంటీలను అటకెక్కించిన కాంగ్రెస్ సర్కారు ఏడో గ్యారెంటీకి కూడా ఏడాదిన్నరలోనే ఘోరీకట్టిందని కేటీఆర్ విమర్శించారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థుల ఆందోళనలపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీచేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని కేటీఆర్ మండిపడ్డారు. ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్య పాలన అందిస్తానన్న ముఖ్యమంత్రి, నిరసనలపై ఉక్కుపాదం మోపడం అత్యంత దుర్మార్గమైన చర్య అని చెప్పారు. ప్రజాపాలనలో నిరసన తెలిపే హక్కును కాపాడతామని అభయహస్తం మేనిఫెస్టోలోని మొదటి పేజీ, మొదటి లైన్‌లోనే ఇచ్చిన హామీ ఏమైందో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని కేటీఆర్ నిలదీశారు. ఉస్మానియా వర్సిటీ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడెక్కకూడదని అల్టిమేటం జారీచేయడం ఇందిరమ్మ రాజ్యంలోని ఎమర్జెన్సీ రోజులను గుర్తుచేస్తోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. విద్యార్థులు తినే భోజనంలో ఇటీవల పురుగులే కాకుండా ఏకంగా బ్లేడ్లు కూడా దర్శనమిచ్చిన ఇటీవలి సంఘటన సర్కారు నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచిందని కేటీఆర్ ఆరోపించారు. అలాంటి దారుణాలు పునరావృతం కాకుండా చూడాల్సింది పోయి విద్యార్థులను అణచివేయాలని చూడటం అన్యాయమని అన్నారు. నిర్బంధ పాలనతో విశ్వవిద్యాలయం విద్యార్థుల గొంతునొక్కే ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించే ప్రసక్తే లేదని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల పట్ల కాంగ్రెస్ సర్కారు అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని ఇప్పటికైనా మార్చుకోకపోతే నియంత పాలనకు గుణపాఠం తప్పదని కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు.




## హైదరాబాద్‌తో సమానంగా
# వరంగల్ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

రూ. 102.1 కోట్లతో మంజూరైన 7 ఆర్టీసీ బస్సులను లబ్ధిదారులకు అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 48,717 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలపై వడ్డీ రాయితీ కింద రూ. 92.74 కోట్ల చెక్కును, జనగామ జిల్లాలోని 1,289 సంఘాలకు రూ. 100.93 కోట్ల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా "ప్రజాపాలన %-% ప్రగతి బాట" సభలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ప్రాంతాన్ని సమానంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రూ. 630.27 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా రూ. 200 కోట్లతో కోనాయాచలం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, రూ. 5.5 కోట్లతో ఘనపూర్‌లో డిగ్రీ కాలేజీ, రూ. 45.5 కోట్లతో 100 పడకల ఆస్పత్రి, రూ. 26 కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ లెవల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు. అలాగే, రూ. 148.76 కోట్లతో దేవాదుల రెండో దశ, ఘనపూర్ ప్రధాన కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. 512 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారు. రహదారుల విస్తరణ, సబ్ స్టేషన్ల ఏర్పాటుకు నిధులను కేటాయించారు. ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కొండేటి శ్రీధర్



**వరంగల్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**

భారతదేశానికి సుపరిపాలన,ప్రతిపక్ష నేతలు సైతం హర్షించిన పాలనను భారత దేశ ప్రజలకు అందించిన భారతరత్న మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజపేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా అటల్ జి యాదిలో కార్యక్రమ ఉమ్మడి వరంగల్ జిల్లా కో - ఆర్డినేటర్ మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్ ఆధ్వర్యంలో హంటర్ రోడ్డులోని డి కన్వెన్షన్‌లో నిర్వహి ంచిన ఆత్మీయ సమ్మేళానికి విచ్చేసిన మాజీ గవర్నర్ సి.హెచ్ విద్యాసాగర్ రావుకి మడికొండలో స్వాగతం పలికి వారిని శాలువాతో సత్కరించి ఆత్మీయ మాజీ శాసన సభ్యులు, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు టీ.రాజేశ్వరరావు,రాజు యాదవ్ ,ఐలయ్య,దేవేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, సంతోష్ రెడ్డి, పసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, ఎస్సీ మోర్చా రాష్ట్రా అధికార ప్రతినిధి మహేందర్,ఎస్సీ మోర్చా వరంగల్ జిల్లా ఇన్చార్జి బాబూరావు, మహేందర్ పటేల్,వెంకట్రావు, నవీన్, పిట్టల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికై పోరాటాలకు సిద్ధం కండి




**కరీంనగర్ జిల్లా తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రానున్న కాలంలో పోరాటాలకు కార్మిక లోకం సిద్ధం కావాలని మారగొని ప్రవీణ్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా మూడో మహాసభ బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ అధ్యక్షతన జరిగింది.మహాసభ ముందు బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జెండాను రాష్ట్ర అధ్యక్షులు గన్నారం రమేష్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా సభలో మారగోనిప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సంక్షేమ చట్టంలో నిబంధనలు ఆయా రాష్ట్రాలకు అనుకూలంగా మార్పులు చేసుకునే నిబంధనలు ఉన్నాయని దేశ వ్యాప్తంగా ఒకే పద్ధతిలో ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2018 నుండి సంక్షేమ బోర్డుకు పాలక వర్గం లేకుండా కార్మిక అధికారులతో నడిపిందని సంక్షేమ బోర్డు నిధులను ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించుకుందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 మాసాలు అవుతున్నప్పటికీ బోర్డుకు పాలకవర్గాన్ని నియమించకుండా కాలయాపన చేస్తూ వస్తుందని తక్షణమే గుర్తించబడిన కార్మిక సంఘాల నుండి సభ్యులతో బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. భవన నిర్మాణ కార్మికులకు 55 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు తంబు వేసే పద్ధతిని తీసివే యాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.మార్చ్ 28న జరిగే పార్లమెంట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గన్నారం రమేష్. దేశంలో ఎక్కడైనా వర్తించే విధంగా గుర్తింపు కార్డులు ఉండాలని సంక్షేమ బోర్డులను రద్దు చేసే ప్రతిపాదన ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేస్తున్నామని దీనికి వేలాదిగా కార్యకర్తలు తల్లి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్పులు చేస్తూ దేశంలో వివిధ కార్మిక సంక్షేమ కొరకు ఏర్పాటు చేసిన బోర్డులను కూడా ఒకే గుడ్డకు కిందికి తీసుకురావాలని దీనివలన నిర్మాణ కార్మికుల కొరకు దేశవ్యాప్తంగా ఉన్న 36వేల కోట్ల ను ఇతర కార్మిక సంక్షేమానికి మళ్ళించేందుకు చేస్తున్న కుట్రలు తిప్పికొట్టాలని కార్మికుల సంక్షేమ బోర్డులను కొనసాగిస్తూ స్వతంత్రంగా పనిచేసే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు జరిగి నుండి ఇప్పటికి 18 లక్షల వరకు సభ్యులు నమోదయి ఉన్నారని తెలిపారు. కార్మికుల హక్కుల సాధనకై ప్రతి ఒక్క కార్మికుడు ఉద్యమించాలన్నారు. ఈ మహాసభలో కార్యదర్శి నివేదికను జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య రాష్ట్రనాయకులు కడారి రాములు, జి రాజు జిల్లా నాయకులు పిట్టల శ్రీనివాస్, కన్నెం సదానందం, అలిశెట్టి చంద్రయ్య,పిట్టల రమ పిట్టల రాజేశ్వరి, అల్లపు లావణ్య, పున్న మహేశ్వరి, కచ్చకాయల తిరుమల, పాల్గొన్నారు.




## ఎల్ఈడి, ఎల్‌సిడి, టెలివిజన్ల
# ధరలు తగ్గే అవకాశం!

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**

గత ఫిబ్రవరిలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో, ఆయన వివిధ దిగుమతి వస్తువులపై పన్నులను తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కొత్త మార్గదర్శకాలు ఏప్రిల్ 1 నుండి అమల్లోకి వస్తాయి. దీని ప్రకారం, ఈ పోస్ట్‌లో, దేశంలో ఏ వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉందో మనం పరిశీలిస్తాము. దీని ప్రకారం, కేంద్ర బడ్జెట్‌లో సెల్ ఫోన్ బ్యాటరీలు, టెలివి జన్లలో ఉపయోగించే ఓపెన్ సెల్స్‌పై దిగుమతి సుంకాలను తగ్గించారు. దీనివల్ల ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, ఎల్ఈడి, ఎల్‌సిడి, టెలివిజన్ల ధరలు తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా, ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలపై దిగుమతి సుంకాల ను తగ్గించారు. దీనివల్ల ఎలక్ట్రిక్ వాహనాల ధరలు తగ్గుతాయి. ఇంకా, బడ్జెట్ ప్రాణాలను రక్షించే మందులపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని తగ్గించింది. దీనివల్ల ఆ మందుల ధర తగ్గే అవకాశం ఉంది. వైద్య పరికరాలు, క్యాన్సర్ మందులు సహా అనేక ఔషధ ఉత్పత్తులపై పన్నులు తగ్గించబడ్డాయి. బంగారం, వెండి, దుస్తుల ధరలు కూడా తగ్గే అవకాశం ఉంది.

## గచ్చిబౌలి పోలీసుల అదుపులో ముగ్గురు
# మైనర్ విద్యార్థులు..!

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

గచ్చిబౌలి పిఎస్ పరిధిలో ముగ్గురు మైనర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తమ తోటి క్లాస్ మేట్ ఓ అబ్బాయితో చనువుగా వుండటం సెల్ ఫోన్ లో వీడియో తీసి తమతో కూడా ఫ్రీగా ఉండాలంటూ వేధింపులకు గురిచేశారు. బాలిక విషయం తల్లిదండ్రులకు, పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వీరంతా ఒకే స్కూల్ లో క్లాస్ మేట్స్ అని పోలీసులు తెలిపారు. పిల్లలకు సెల్ ఫోన్ ఇవ్వొద్దు ఇస్తే నిత్యం గమనించాలన్నారు.

## కోర్టు బెంచ్ క్లర్క్
# లైంగిక వేధింపులు..!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దారుణం వెలుగులోకి వచ్చింది. అందరికీ న్యాయం జరిగే కోర్టులోనే మహిళా ఉద్యోగికి లైంగిక వేధింపులు ఎదురైయ్యాయి. ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో ఉద్యోగి మహిళా ఉద్యోగిరాలిని లైంగికంగా వేధిస్తున్నాడు. సదరు మహిళతో కోర్టు బెంచ్ క్లర్క్ సత్యనారాయణ నీచపు పనులు ఒడిగట్టాడు. అసభ్యంగా తాకుతూ ఆమెను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ట్యూబెక్టమీ చేయించుకున్నావా.. ఎంజాయ్ చేద్దామా అంటూ వికృత చేష్టలకు పాల్పడుతున్నాడు. నీకు ఏం కావాలన్నా అడుగు చేస్తా.. నాకు కావాల్సింది నాకు ఇచ్చేయ్ అంటూ వేధిస్తున్నాడని మహిళా ఉద్యోగి ఆవేదన వ్యక్తం చేసింది. తనకు సహకరిస్తే ఉద్యోగం పర్మినెంట్ చేయిస్తానంటూ సత్యనారాయణ ఆఫర్లు ఇచ్చాడు. క్లర్క్ సత్యనారాయణ వేధింపులు తాళలేక సదరు మహిళా ఉద్యోగి పోలీసులను ఆశ్రయించింది. ఆ మహిళా ఉద్యోగి సత్యనారాయణపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. బిఎన్ఎస్ సెక్షన్ 74, 75, 78 కింద కేసు నమోదు చేశారు.

## లోయలో పడిన ఐఐటీ
# విద్యార్థులున్న బస్సు

**గ్యాంగ్‌టక్, తెలంగాణ ముచ్చట్లు :**

ఐఐటీ విద్యార్థులతో వెళ్తున్న బస్సుపై డ్రైవర్ అదుపుకోల్పోయాడు. దీంతో అది లోయలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో పది మంది గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సిక్కింలోని మంగన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం రాత్రి 9.30 గంటల సమయంలో ఐఐటీ ధన్‌బాద్ విద్యార్థులతో వెళ్తున్న బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దారా అటవీ ప్రాంతంలోని పక్షేప్ సమీపంలో ఆ బస్సు ప్రమాదానికి గురైంది. వంద అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లి బోల్తాపడింది. కాగా, బస్సు ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు, భద్రతా సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో డ్రైవర్‌తో సహా పది మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. గాయపడిన విద్యార్థుల్లో నలుగురు మహిళలు ఉన్నట్లు చెప్పారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో గ్యాంగ్‌టక్‌లోని ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. మిగతా విద్యార్థులకు మంగన్‌లోని హాస్పిటల్‌లో చికిత్స అందించినట్లు వెల్లడించారు.

# కోట్లు ఖర్చు పెడుతున్నా... జాడ ఏదీ..?

**మహబూబ్ నగర్, తెలంగాణ ముచ్చట్లు :**

శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ ప్రమాదంలో కార్మికుల జాడ తెలుసుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మృతదేహాల కోసం రెస్క్యూ ఆపరేషన్ నేటికి 21వ రోజుకు చేరుకుంది. ఏడుగురు మృతదేహాలను వెతికేందుకు నిరంతరం శ్రమిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. ప్రభుత్వం రోజుకు రెస్క్యూ ఆపరేషన్ కు వినియోగించే రోబోల కోసం నాలుగు కోట్ల రూపాయలు వ్యయం చేస్తుంది. కేరళ నుంచి కడావర్ డాగ్స్‌ను తెప్పించడం నుంచి రోబోలను తెప్పించి అన్వేషణ చేస్తున్నారు. మట్టి, బురద తవ్వకాలకు ఆటంకంగా మారింది. సొరంగంలో రెండు రోబోలు పనిచేస్తున్నాయి. కడావర్ డాగ్స్ గుర్తించిన డీ2, డీ1 పాయింట్లమధ్య పన్నెండు మీటర్ల దూరం ఉందని సహాయక బృందాలుత?లిపాయి. ఈ ప్రాంతంలోనే టీబీఎం మిషన్ కూలిపోయింది. పైకప్పు విరిగిపడింది. ఈ ప్రాంతంలోనే మృతదేహాలు ఉంటాయని కడావర్ డాగ్స్ గుర్తించడంతో అక్కడ తవ్వకాలు జరిపేందుకు నిరంతరం శ్రమిస్తున్నారు. టీబీఎం మిషన్ ను కట్ చేస్తున్నారు. ఆ శిథిలాలను తొలగించి బయటకు తీసుకు రావడం కూడా కష్టంగా మారడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది దీంతో పాటు కార్మికుల మృతదేహా లున్న చోట మాత్రం ప్రమాదకరమైన పరిస్థితు లున్నాయని ఉన్నతాధికారులు చెబుతున్నారు. అక్కడకు వెళ్లాలంటే రిస్క్‌తో కూడుకున్న వ్యవహారమని అంటున్నారు. అందుకే ఆచితూచి అడుగులు వేస్తున్నామని, అక్కడ హోలో స్పేస్‌లో ఖాళీగా ఉన్న ప్రదేశంలోనే కార్మికుల మృతదేహాలున్నట్లు అంచనాకు వచ్చిన సహాయక బృందాలు అక్కడకు వెళ్లేందుకు రెండు రోబోలను ఉపయోగిస్తున్నాయి. షిఫ్ట్ లలో నిరం తరం పన్నెండు సహాయక బృందాలు పనిచేస్తున్నప్పటికీ ఫలితం కనిపించకపోవడంతో తదుపరి చర్యలపై చర్చలు జరుపుతున్నారు. ప్రధానంగా.. కేరళ కెడావర్ డాగ్స్ గుర్తించిన డీ-1, డీ-2 ప్రాంతాల్లో తవ్వకాలు విస్తృతంగా



నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే.. మాన్యువల్ డిగ్గింగ్‌కు బదులుగా ఆటానమస్ హైడ్రాలిక్ పవర్డు రోబోలను వాడుతున్నారు. ఈ రోబో మోడ్రన్ టెక్నాలజీతో టన్నెల్ లోపల డిగ్గింగ్ ప్రక్రియ నిర్వహించనుంది.డిగ్గింగ్ ప్రక్రియలో ఏర్పడే మట్టిని వేగంగా బయటకు తీయడానికి సహాయపడతాయి.

గంటకు 620 క్యూబిక్ మీ టర్ల బురదతో కూడిన మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా తరలించనున్నారు. అధికారులు. ఈ అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోకు అనుసం ధానంగా ప్రత్యేకమైన యంత్రాలను ఉపయోగి స్తున్నారు. 30 హార్స్ పవర్ సామర్థ్యం గల లిక్విడ్ రింగ్ వాక్యూమ్ పంపు, వాక్యూమ్ ట్యాం కుతో కూడిన మెషిన్‌లను కూడా టన్నెల్ లోప లికి పంపారు. ఈ యంత్రాలు మట్టిని త్వరగా తొలగించేందుకు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. మరోవైపు.. సహాయక చర్యలకు అడ్డుగా నిలిచిన టీబీఎం వెనక భాగా న్ని గ్యాస్ కట్టర్లు, ప్మాస్లా కట్టర్లు, అల్ట్రా థర్మల్ కట్టర్లో కత్తిరించి ఎప్పటికప్పుడు ఆ భాగాన్ని లోకో ట్రైన్ ద్వారా బయటకు పంపుతున్నారు. ఇక.. ఫిబ్రవరి 22న టన్నెల్‌లో ప్రమాదం జరగ్గా 8 మంది చిక్కుకుపోయారు. 16వ రోజున టన్నల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్ గురు ప్రీత్ సింగ్ మృతదేహాన్ని మాత్రమే వెలికి తీశారు. పార్థివ దేహాన్ని పంజాబ్లోని వారి కుటుంబ సభ్యులకు సైతం అప్పగించారు. మిగిలిన ఏడుగురి కోసం రెస్క్యూ ఆపరేషన్ కంటిన్యూ అవుతోంది. ఏడు గురి కార్మికుల జాడ కనిపెట్టేం దుకు ఎస్ఎల్ బీసీ టన్నెల్‌లో 12 రకాల సహా యక బృందాలు నిత్యం శ్రమిస్తూనే ఉన్నాయి.

# ప్రతిపక్ష పాత్ర పోషించే ఉద్దేశ్యం లేదా..?



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తానని పార్టీ వర్గాలతో చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ అసెంబ్లీకి డుమ్మాకొట్టారు? రెండు సార్లు పవర్‌లో ఉన్నప్పుడు అసెంబ్లీలో విపక్షాలను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నించిన గులాబీ బాస్.. ఇప్పుడు ప్రతిపక్షనేత పాత్ర పోషించడానికి వెనకాడుతున్నారు.. గత బడ్జెట్ సమావేశాల్లో వ్యవహరించినట్లు ఈ సారి కూడా గవర్నర్ ప్రసంగం రోజు హాజరు వేయించుకుని వెళ్లిపోయారు.. తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి.. బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత హోదాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతారా? లేదా అని అందరూ ఆసక్తిగా ఎదురు చూశారు. ఇటీవల బీఆర్ఎస్ వర్గాల ముందు ఈ సారి అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతానని కేసీఆర్ ప్రకటించినట్లు ప్రచారం జరిగింది.. దానికి తగ్గట్లేఅసెంబ్లీ సమావేశాల ముందు రోజు కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు వచ్చారు..సుదీర్ఘ విరామం తర్వాత తెలంగాణ భవన్‌కు వచ్చిన కేసీఆర్? .అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చర్చించారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై తనపార్టీ సభ్యులకు కేసీఆర్ దిశా నిర్దేశం చేశారంట.దాంతో తెలంగాణ బడ్జెట్ సమావేశాలు స్టార్ట్ అయినప్పటి నుంచి కేసీఆర్‌పైనే అందరి దృష్టి పడింది. అనుకున్నట్లే సభకు హాజరైన గులాబీ బాస్ గవర్నర్ ప్రసంగం రోజున సభలో కనిపించారు. ఆరు నెలల తర్వాత సభకు వచ్చిన కేసీఆర్ ?ప్రతిపక్ష నేత హోదాలో బీఏసీ సమావేశానికి హాజరుకాలేదు..రెండవరోజు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసం గానికి ధన్యవాద తీర్మానం జరిగినా కేసీఆర్ డుమ్మా కొట్టడం చర్చనీయంశంగా మారింది. ఆ క్రమంలో సభా ప్రాంగణంలో ఎవరిని కదిపినా కేసీఆర్ అసెంబ్లీ హాజరుపైనే చర్చ నడుస్తుంది.గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగేటప్పుడు.. బీఆర్ఎస్ తరఫున కేసీఆర్ మాట్లాడతారని తొలుత ప్రచారం జరిగింది. అయితే ఆయన అసలు అసెంబ్లీకే హాజరుకాలేదు. కొత్త ప్రభుత్వం కొలువుదీరాక తొలి శాసనసభ సమావేశాలు జరిగినప్పుడు తుంటికి గాయం కారణంగా ఆస్పత్రిలో చేరిన కేసీఆర్ సభకు హాజరుకాలేదు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారానికి అసెంబ్లీకి వచ్చి వెళ్లిన ఆయన గత ఏడాది బడ్జెట్ సమావేశాల్లో కూడా ఒక్క రోజు హాజరు వేయించుకుని వెళ్లిపోయారు. ఆయన ఈ సారి బడ్జెట్ సమావేశాలకు హాజరుకానున్నారని పెద్దఎత్తున బీఆర్ఎస్ వర్గాలు ప్రచారం చేశాయి. కానీ సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజు గవర్నర్ ప్రసంగానికి హాజరై.. రెండోరోజు సభకు రాకుండా ఆయన ముఖం చాటేశారు. అయితే ఈనెల 19న బడ్జెట్ ప్రవేశ పెట్టే సందర్భంగా కేసీఆర్ సభకు వచ్చే అవకాశాలున్నాయని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. తమకు ఈ సారి అధికారం కట్టబట్టలేదనే కోపంతో కేసీఆర్ జనాలపై అలుగుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. గెలుపు ఓటములు సహజమని.. ఇప్పటి నుంచే ఆయన ప్రజా సమస్యలపై గళం విప్పితే.. జనం హర్షిస్తారని సూచిస్తున్నారు.ముఖ్యమంత్రి సహా మంత్రులు, ఎమ్మెల్యేలందరూ కేసీఆర్ ను అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని?డిమాండ్ చేస్తూనే ఉన్నారు. కేవలం అసెంబ్లీకి రాకుంటే స్పీకర్ చర్యలు తీసుకుంటారన్న భయంతో ఆరు నెలలకు ఒక సారి వచ్చి వెళ్లడం తప్ప .. ఆయనకు సభలో ప్రతిపక్ష నేత పాత్ర పోషించే ఉద్దేశం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆ క్రమంలో కేసీఆర్ ప్రతిపక్ష నేతగా జీతభత్యాలు పొందుతూ అసెంబ్లీకి రావడం లేదంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , అసెంబ్లీ సెక్రటరీకి హస్తం పార్టీ నేతలు ఫిర్యాదు చేసే వరకు వచ్చింది పరిస్థితి. ఆయినా ఆయన తిరిగి అసెంబ్లీకి డుమ్మా కొట్టడం అటు పొలిటికల్ సర్కిల్స్‌తో పాటు పబ్లిక్‌లోనూ విమర్శలపాలవుతోంది.

# జైలు శిక్ష తప్పేలా లేదు.?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

ప్రముఖ యూట్యూబర్ హర్ష సాయికి ఊహించని షాక్ తగిలింది. ఆయనకు జైలు శిక్ష తప్పేలా లేదు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న, చేసిన వారికి చుక్కలు చూపిస్తున్న ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కన్ను హర్ష సాయి మీద పడింది. నిన్న ట్విటర్ వేదికగా హర్ష సాయిపై ఫైర్ అయ్యారు. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో హర్ష సాయి మాట్లాడిన మాటల్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.? ' చేస్తున్నదే తప్పు.. అదేదో సంఘసేవ చేస్తున్నట్టు ఎంత గొప్పలు చెప్పుకుంటున్నాడో చూడండి. తాను బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయకుంటే ఎవరో ఒకరు చేస్తారని ఈయన చేస్తున్నాడట. బుద్ధుందా అసలు! ఎంతో మంది అమాయకుల ప్రాణాలు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బలైతుంటే



కనీసం పశ్చాత్తాపం లేదు. వీళ్లకు డబ్బే ముఖ్యం, డబ్బే సర్వస్వం.. ఎవరూ ఎక్కడ పోయినా, సమాజం, బంధాలు, బంధుత్వాలు చిన్నాభిన్నమైన సంబంధం లేదు'? అంటూ మండిపడ్డారు. హర్ష సాయిపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని స్వయంగా సజ్జనర్ తన ట్విటర్ ఖాతా ద్వారా వెల్లడించారు. తాను ఎవరిపై వ్యక్తిగతంగా పోరాటం చేయడం లేదని స్పష్టం చేశారు. బెట్టింగ్ యాప్స్ వల్ల చాలామంది నష్టపోతున్నారని, వాటిని నమ్మి మోసపోవద్దని ఆర్టీసీ ఎండీ సూచించారు. గత కొన్ని నెలల నుంచి సజ్జనార్ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ ఉన్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్‌పై ఉక్కు పాదం మోపుతున్నారు. వారిపై కేసులు పెట్టి జైలులో పడేస్తున్నారు.? ఇప్పటికే లోకాల్ బాయ్ నాని, భయ్యా సన్నీ యాదవ్‌లపై కేసులు నమోదు అయినట్లు తెలుస్తోంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన మరికొంత మందితో వాటికి వ్యతిరేకంగా వీడియో చేయించారు.?



### ఆగి ఉన్న బైకర్ వద్దకు వెళ్లిన సింహాలు..
## తర్వాత ఏం జరిగిందంటే?

**అహ్మదాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

అటవీ ప్రాంతం సమీపంలోని మార్గంలో కొందరు వ్యక్తులు బైక్‌పై వెళ్తున్నారు. రెండు సింహాలు అక్కడ ఉండటం చూసి కొంతదూరంలో వారు ఆగిపోయారు. వాటిని చూసి ఇద్దరు వ్యక్తులు దూరంగా పారిపోయారు. బైక్ నడిపే వ్యక్తి అక్కడ ఉండటాన్ని సింహాలు గమనించాయి. మెల్లగా నడిచి అతడి వద్దకు వెళ్లాయి. భయపడిన ఆ వ్యక్తి కూడా బైక్ దిగి పక్కనున్న పొదల్లోకి వెళ్లాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. గుజరాత్‌లోని గిర్ అటవీ ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. ముగ్గురు వ్యక్తులు బైక్‌పై వెళున్నారు. మట్టి రోడ్డులో రెండు సింహాలను చూసి వారు దూరంగా ఆగిపోయారు. భయందోళన చెందిన ఇద్దరు వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయారు.కాగా, ఒక వ్యక్తి మాత్రం బైక్‌పై అక్కడే ఉన్నాడు. ఇది చూసి సింహాలు అతడి వద్దకు మెల్లగా వెళ్లసాగాయి. దీంతో అతడు కూడా భయపడ్డాడు. బైక్ పార్క్ చేసి పక్కనున్న పొదల్లోకి వెళ్లాడు. ఆ తర్వాత ఆ సింహాలు అక్కడి నుంచి వెళ్లిపో యాయి.మరోవైపు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారి సుశాంత నందా ఈ వీడియో క్లిప్‌ను ఎక్స్‌లో షేర్ చేశారు. 'గుజరాత్‌లో మరో రోజు' అని క్యాప్షన్ ఇచ్చారు. 'మనిషిని ఆహారంగా తీసుకునేందుకు సింహాల జంట ఆసక్తి చూపలేదు. లేకపోతే అవి వారిని వెంబడించి వేటాడి ఉండేవి' అని పేర్కొన్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కొందరు నెటిజన్లు ఫన్నీగా కామెంట్లు చేశారు.

### ముగ్గురు పిల్లలను చంపి..
## ఆత్మహత్య చేసుకున్న తండ్రి




**రాంచీ, తెలంగాణ ముచ్చట్లు :**

తండ్రైన వ్యక్తి తన ముగ్గురు పిల్లలను హత్య చేశాడు. ఆ తర్వాత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సమాచారం తెలిసి పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. భార్య ఇంట్లో లేని సమయంలో ఈ సంఘటన జరిగినట్లు తెలుసుకున్నారు. జార?ండ్‌లోని గిరిదిహ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మహేశ్‌లిటి గ్రామంలోని ఒక ఇంటి తలుపులు ఆదివారం ఉదయం తెరుచుకోలేదు. దీంతో అనుమానించిన స్థానికులు లోపలకు వెళ్లి చూశారు. ఒక వ్యక్తి మృతదేహం సీలింగ్‌కు వేలాడుతుండగా, అతడి పిల్లల మృతదేహాలు ఆ సమీపంలో కింద ఉండటాన్ని గమనించి షాక్ అయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా, పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. మృతులను 36 ఏళ్ల సనాల్ అన్సారీ, ఇద్దరు కుమార్తెలైన 12 ఏళ్ల అఫ్రీన్ పర్వీన్, 8 ఏళ్ల జైబా నాజ్, ఆరేళ్ల కుమారుడు సఫాల్ అన్సారీగా గుర్తించారు. ముగ్గురు పిల్లల గొంతునొక్కి హత్య చేసిన తర్వాత సనాల్ ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు. పుట్టింటికి వెళ్లిన మృతుడి భార్యకు ఈ విషయం తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### లష్కరే తోయిబాకు చెందిన మోస్ట్
## వాంటెడ్ టెర్రరిస్ట్ హతం

**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు :**



పాకిస్థాన్ కేంద్రంగా జమ్మూ కశ్మీర్‌లో ఉగ్ర కార్యకలా పాలు సాగిస్తున్న లష్కరే తోయిబాకు చెందిన మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ అబు ఖతల్ హతమయ్యాడు. శనివారం రాత్రి పాకిస్థాన్‌లో అతడు హత్యకు గురయ్యాడు. సాయంత్రం 7 గంటల ప్రాంతంలో తన గార్డుతో కలిసి జీలం ప్రాంతంలో ప్రయాణిస్తుండగా.. గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. దుండగులు 15 నుంచి 20 రౌండ్లు కాల్పులు జరపడంతో అబు ఖతల్ అక్కడి కక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అతడితోపాటు తన భద్రతా గార్డు కూడా ప్రాణాలు కోల్పోగా.. మరో గారు్డకు గాయాలైనట్లు సమాచారం. లష్కరే తోయిబా ఉగ్ర వాద సంస్థలో అబు ఖతల్ కీలక వ్యక్తిగా ఉన్నాడు. జమ్మూకశ్మీర్‌లో చోటుచేసుకున్న పలు దాడుల్లో ఇతడి హస్తం ఉంది. అంతేకాదు, 26/11 ముంబై ఉగ్రదాడుల సూత్రధారి హాఫీజ్ సయూద్‌కు అత్యంత సన్నిహితుడు. గతేడాది జూన్ 9న జమ్మూకశ్మీర్ రియాసీ జిల్లాలోని శివఖోరి ఆలయం నుంచి భక్తులతో వస్తున్న బస్సుపై జరిగి ఉగ్రదాడిలో అబు ఖతల్ కీలక పాత్ర పోషించాడు. అతడి నేతృత్వంలో ఈ దాడికి పథక రచన జరిగింది.

# జగదీష్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**టేకుమట్ల ,(భూపాలపల్లి జిల్లా) తెలంగాణ ముచ్చట్లు:**



అసెంబ్లీ సమావేసంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌ని ఏకవచనంతో సభ నీ సొంతం కాదు అంటూ మాట్లాడి గౌరవ స్పీకర్ స్థానాన్ని ఆగౌరపరిచిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు టేకుమట్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రులు కేటిఆర్, జగదీష్ రెడ్డిల దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ...బహుజనుడు స్పీకర్ స్థానంలో ఉండడాన్ని కేసీఆర్ కంపని ఓర్వలేక పోతున్నారని స్పీకర్ స్థానాన్ని అగౌరపరిచిన జగదీష్ రెడ్డి మాట్లాడిన మాటలే నిదర్శనం గౌరవ ప్రధానమైన స్థానం స్పీకర్ స్థానం అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగపు స్థానమని ఆ స్థానాన్నె అగౌరపరిచిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. మొదటి నుంచి కెసిఆర్ పార్టీ విధానమే బడుగు బలహీన వర్గాలను అవమాన పరుస్తూనే ఉన్నారని దళిత బహుజనులు అంటే ఇంత అలుసా ఎందుకింత అహంకారం అధికారం పోయినా దొరతనపు అహంకారం ఇంకా తగ్గలేదని అన్నారు. బడుగు బలహీన వర్గాలు లేకుండానే మీరు ఎమ్మెల్యేగా గెలిచారా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జగదీశ్ రెడ్డికి శాసన సభను స్పీకర్ స్థానానికి గౌరవించాలని తెలియదా అని ప్రశ్నించారు. ఒక దళితుడు స్పీకర్ స్థానాల్లో కూర్చోవడం టిఆర్ఎస్ పార్టీకి ఇష్టం లేదని అన్నారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నాయకుడిగా ఉన్న దళితుడైన బట్టి విక్రమార్కుని కూడా ఇలానే అవమానపరిచారు. ప్రతిపక్ష పాత్ర లేకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను టిడిపి ఎమ్మెల్యేలను టిఆర్ఎస్‌లో కలుపుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన గనుడు కేసీఆర్ కాదా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపట్టి కులగణన చేపడితే కనీసం సర్వేలో కూడా కేసీఆర్ కుటుంబం పాల్గొనలేదు అంటే వీళ్ళకు బీసీల పట్ల దళితులపట్ల ఎంత ప్రేమ ఉందో స్పష్టమవుతుందని అన్నారు. ధృత రాష్ట్రుని కౌగిలిల కెసిఆర్, కంపని వ్యవహరిస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 56 శాతం రిజర్వేషన్స్ కల్పించాలని శాసనసభలో తీర్మానం చేస్తే దాన్ని కూడా హేళన చేసే విధంగా మాట్లాడారని ఆయన విమర్శించారు. దళితులు బడుగు బలహీనర్గాల పట్ల మీ వైకిరిని మార్చుకోక పోతే టిఆర్ఎస్ కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ సమాజం క్షమించదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్. యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్.బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం బొల్లికొండ రాజయ్య మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య.కనుమరుగుల సదయ్య.మండల ప్రధాన కార్యదర్శులు దాసరపు సదానంద.బండి రవి.ఎడ్ల రమేష్. వివర్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు సంపత్. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లద్దునూరి ఐలయ్య. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొల్గూరి అనిల్.మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కుమ్మరి రమాదేవి.అధ్యక్షులు పేరుమాండ్ల క్రాంతి.గొల్లపల్లి వెంకటేశ్వర్లు. గజ్జి రమేష్.అల్లం ఓదెలు మండల నాయకులు పోల్ దాసరి రాజేశం.వంగ కుమార స్వామి. కూర వెంకట రా రెడ్డి.వంగ నరేష్. ఏలబోయిన రాజేందర్.సోరుపాక సదానందం. కోరే చందు.నల్లబెల్లి మొండయ్య.దాసరి కుమార స్వామి.కురె ప్రభాకర్. దుర్గయ్య. మండల యువజన కాంగ్రెస్ నాయకులు నాగుల నరేందర్,ఇరవేణ అజయ్, బొండ్ల మహేష్, జంగిటి రాజు,భాషవెన రాజేందర్, కౌడగాని అనిల్,పెసరు విఘ్నేష్,కూర అజయ్ సింహ రెడ్డి.చిలక రవి పాల్గొన్నారు.

# భారత్‌తో పాక్ ప్రచ్ఛన్న యుద్ధం చేస్తోంది?!

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు:**



భారతదేశం గౌతమబుద్ధుడు, మహాత్మా గాంధీ పుట్టిన నేల అని, ఆ కారణ ంగానే భారతదేశ శాంతి సందేశం ప్రపంచ దేశాల్లో ప్రతిధ్వనిస్తోందని ప్రధానమంత్రి నరేం ద్ర మోదీ అన్నారు. భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం ప్రపంచానికి మార్గదర్శిగా నిలుస్తోందని చెప్పారు. ఆమెరికాకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిశోధకుడు లెక్స్ ఫ్రిడ్‌మాన్ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. ప్రజాజీవితంలో తన ప్రయాణం, చిన్ననాటి విషయాలు, ఆర్ఎస్ఎస్‌తో తన అనుబంధం, పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో మిత్రత్వంతో సహా పలు విషయాలకు ఈ ఇంటర్వ్యూలో మోదీ సమాధానమిచ్చారు."నా బలం నా పేరులో లేదు. 140 కోట్ల మంది ప్రజలు, కాలానికి నిలిచిన దేశ సంస్కృతి, వారసత్వం నా వెనుక ఉండటమే నా బలం" అని మోదీ ఈ సందర్భంగా తెలిపారు. ప్రపంచ దేశాధినేతలతో కరచాలనం చేస్తున్నానంటే ఆ కరచాలనం ఘనత మోదీది కాదని, 140 కోట్ల భారతీయులకే ఆ ఘనత చెందుతుందని అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌తో తన అనుబంధం, అక్కడ నేర్చుకున్న విలువలే తన సైద్ధాంతిక పునాదులని మోదీ స్పష్టం చేశారు. దేశం కన్నా మిన్న ఏదీ లేదని, సమాజ సేవే దైవ సేవ అని ఆర్ఎస్ఎస్ నుంచి తాను నేర్చుకున్నానని, ఆర్ఎస్ఎస్ తమ సభ్యులందరికీ దేశం పట్ల, ప్రజల పట్ల అలాంటి బలమైన భావాలను పాదుకొల్పుతుందని చెప్పారు. దేశ సేవలో ఆర్ఎస్ఎస్ కంట్రిబ్యూషన్ ఎంతో ఉందని, విద్యాపరంగా "విద్యా భారతి" పేరుతో దేశవ్యాప్తంగా 70,000 పాఠశాలలు నడుపుతోందని, 30 లక్షల మందికి పైగా విద్యార్థులకు విద్యాబోధన చేస్తోందని చెప్పారు. ఆర్ఎస్ఎస్ కంటే అతిపెద్ద స్వయం సేవక్ సంఘ్ ప్రపంచంలోనే లేదని ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ జర్నీ 100 ఏళ్లకు చేరుకుందని చెప్పారు.ఉగ్రవాదం అనేది ఇండియా సమస్య మాత్రమే కాదని, యావత్ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్య అని ప్రధాని మోదీ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రధాన ఉగ్రవాద దాడుల్లో పాక్ ప్రమేయం కూడా తరచు ముడిపడి కనిపిస్తు ందని ఒసామాబిన్ లాడెన్‌ను పాక్‌లో మట్టుబె ట్టిన సందర్భాన్ని ప్రస్తావిస్తూ అన్నారు. టెర్రరి జంతో ఎవ్వరికీ ప్రయోజనం ఉండదని ఇండి యా తరచు హెచ్చరిస్తూనే ఉందని, కానీ పాకిస్థాన్ మద్దతు పలుకుతూనే ఉందని అన్నారు. స్టేట్-స్పాన్సర్డ్ టెర్రరిజం అనేది ఇతర దేశాలకు హాని చేయడంతో పాటు సొం త ప్రజానీకం, దేశ భవిష్యత్తును కూడా నాశ నం చేస్తుందని చెప్పారు. ఉగ్రవాదానికి స్వదే శంలో ఆశ్రయం ఇవ్వడం, ప్రోత్సహిం చడం పాక్ మానుకోవాలని హితవు పలికారు. భార త్‌తో పాక్ ప్రచ్ఛన్న యుద్ధం చేస్తోందని, టెర్రరిజాన్ని ఇండియాకు ఎగుమతి చేస్తోందని తప్పుపట్టారు.

# స్పెషల్ గిఫ్ట్ ఇచ్చిన హోంమంత్రి..

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్నారు కేంద్ర హోం మంత్రి అమిత్ షా. ఇందులో భాగంగా మిజోరాం రాజధాని ఐజ్వాల్‌లో జరిగిన అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదికపై ఏడేళ్ల బాలిక ఎస్తర్ లాల్దుహ్మి హనమ్‌తే హృదయపూర్వకంగా వందే మాతరం గీతాన్ని ఆలపించింది. చిన్నారి గాయని ప్రతిభకు ముగ్ధుడైన హోం మంత్రి అప్పటికప్పుడే ఆమెను ప్రశంసలతో ముంచెత్తడమే కాదు. ఆమెకో ప్రత్యేక గిఫ్ట్ ఇచ్చారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ తనకు కలిగిన అనుభూతిని పంచుకున్నారు. మిజోరాంకు చెందిన ఏడేళ్ల ఎస్తర్ అద్భుత గాత్రానికి ఫిదా అయిన హోం మంత్రి అమిత్ షా గిటార్ బహుమతిగా ఇచ్చారు. ఈ క్షణాల్లో తనలో కలిగిన భావోద్వేగాలను ఎక్స్ వేదికగా ఇలా పోస్ట్ చేశారు. "భారతదేశం పట్ల ప్రేమ మనందరినీ ఏకం చేస్తుంది.

మిజోరాంకు చెంది న ఈ అద్భుతమైన చిన్నారి ఎస్తేర్ లాల్దు హ్మి హనమ్‌తే ఐజ్వాల్‌లో పాడిన వందే మాతర గీతం విని నేను చాలా కదిలిపో యాను. 7 ఏళ్ల ఆ చిన్నారికి భారత మాత పట్ల ఉన్న ప్రేమ ఆమె పాటలో స్పష్టంగా కనిపించింది. ఆమె పాట వినడం నిజంగా అద్భుతమైన అనుభవం" అని రాశారు. మిజోరాంకు చెందిన యువ గాయని ఎస్తర్ 2020లో తన ప్రతిభతో దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది.' మా తుజే సలాం'అంటూ ఆమె పాడిన వీడియో విపరీతంగా వైరల్ అయింది. ఆమె స్వరంలోని మాధుర్యం, దేశభక్తిని మెచ్చుకోనివారు లేరు. వండర్ గర్ల్ బిరుదుతో పాటు విస్తృత గుర్తింపు, ప్రశంసలు సంపాదించుకున్న ఎస్తర్ గాత్రప్రతిభకు మిజోరాం ప్రభుత్వం నుంచి అనేక అవార్డులు దక్కాయి. అప్పట్లో గవర్నర్ నుంచి ప్రత్యేక ప్రశంసలు పొందిన ఈ చిన్నారి తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా హృదయాన్ని కూడా గెల్చుకుంది.





## పదవ తరగతి విద్యార్థులకు
# ప్యాడ్స్ స్టేషనరీ పంపిణీ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

జమాతే ఇస్లామీ హింద్ ఇందిరానగర్ శాఖ ఆధ్వర్యంలో రఘునాధపాలెంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్యా డ్స్ , స్కేల్స్ ,పెన్సిల్ మరియు ఇతర స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామీ హింద్ ఇంద్రానగర్ శాఖ అధ్యక్షులు నిజాముద్దీన్ మాట్లాడుతూ విద్యార్థినులు మంచిగా చదివి పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు .అదే విధంగా ఈ సమయంలో ఎటువంటి ఒత్తిడికి గురి కాకుండా ధైర్యంగా ఉండి పరీక్షలు రాయాలన్నారు. ఈ సందర్భంగా ఐట రీజినల్ సెక్రెటరీ మొహమ్మద్ ముజీబ్ మాట్లాడుతూ పిల్లలు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని అదేవిధంగా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూ ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల మెలుకువలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అరుణకుమారి ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లింల ప్రేమ అభిమానం ఆప్యాయతలు
# నన్ను ఈ స్థానంలో నిలబెట్టాయి






**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం మార్చి 16 ముస్లింల ప్రేమ అభిమానం ఆప్యాయతలే ఈ స్థానంలో నిలబెట్టాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం తనను కలిసిన ఖమ్మం రూరల్ , ఎదులాపురం మున్సిపాలిటీ ముస్లిం మైనార్టీలను ఉద్దేశించి , తన క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ముస్లింలు తనను ప్రేమ, అభిమానం ఆప్యాయతలు ఏ విధంగా పంచారో శీనన్న గూడా అదేవిధంగా వారి కష్టాలలో, అవసరాలలో పిలిచే పలికే వ్యక్తిగా గతంలో ఎలా ఉన్నాను అలాగే ఉంటానని పేర్కొన్నారు. ఖమ్మంలో రూరల్ మండలంలో, ఏదులాపురం మున్సిపాలిటీలో ముస్లింలు చెప్పిన సమస్యలను త్వరిత గతీతంగా రెవెన్యూ శాఖ నాదే కాబట్టి ,పరిష్కరిస్తానని హామీలు ఇచ్చారు. మసీదు ,షాదీ ఖానా విషయాలు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న దృష్ట్యా ఏదో ఒక రోజు వచ్చి, ఇఫ్తార్ విందు ఏర్పాటుపై మాట్లాడుతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎదులాపురం మున్సి పాలిటీ, కమ్మ రూరల్ మండలం జేఏసి నాయకులు సయ్యద్ సాదిక్ అలీ , మహమ్మద్ గౌస్ పాషా , మహమ్మద్ హుస్సేన్, షేక్. నజిరుద్దీన్ , మొయిన్, హసన్, యాసీన్, జబ్బార్, ఆరిఫ్, రషీద్,ఖలీల్, జానీ,జావేద్, జాఫర్, యాసిన్, నవాబ్,షరీఫ్,రఫీ ,జానీ ఖాన్, మౌలాలి,మిర్జావలి,యూసుఫ్, మస్తాన్ ,ఖాదర్, అబూబకర్, మదార్, మహబూబ్ సాహెబ్, బాజీ లు ఎదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలంలోని ముస్లిం మైనార్టీ సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు.

# ముత్యాల లక్ష్మి నారాయణమ్మ మృతి

**- మాజీ ఎంపీ నామ సంతాపం**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు సోదరీమణి మరియు ముత్యాల వీరభద్రం, ముత్యాల రమణమూర్తి ల మాతృమూర్తి ముత్యాల లక్ష్మి నారాయణమ్మ ఆది వారం ఉదయం పరమపదించారు. ఈ విషాద వార్త ను తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. ముత్యాల లక్ష్మి నారాయణమ్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు. అలాగే, వారి కుటుంబ నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మార్చి 17వ తేదీ వేములవాడ శ్రీ రాజన్న స్వామి

# కళ్యాణ మహోత్సవం



**వేములవాడ, తెలంగాణ ముచ్చట్లు :**

ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలో వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీపార్వతీ రాజరాజేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. కమనీయమైన ఈ కళ్యాణం తిలకించడానికి దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలనుండి భక్తులు తరలివస్తారు. ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకదాశ రుద్రాభిషేకంతో కళ్యాణ ఘట్టం ప్రారంభమవుతుంది. కళ్యాణానికి ముందు ఎదుర్కోలు కార్యక్రమం కన్నుల పండువగా జరుగుతుంది. వేదమంత్రాలు, మేళతాళాల మధ్య ఘనంగా ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహిస్తారు. ఇక్కడి ఆలయంలో కోడె మొక్కులకు విశిష్ట ప్రాధాన్యం ఉంది. సంతానం కోసం, తమ పిల్లలు బాగా చదువుకోవాలని, ప్రయోజకులు కావాలని కోరుకుంటూ శివుడికి భక్తిశ్రద్ధలతో కోడె మొక్కులు చెల్లించుకుంటారు. అంతేకాదు చాలామంది తమ పిల్లలకు ఇక్కడ పుట్టు వెంట్రుకలు తీయించడం ఆనవాయితీ. ఇలా అనేక రకాలుగా వేములవాడ రాజన్న ఆలయానికి విశేష ప్రాధాన్యముంది. తెలంగాణ రాష్ట్రంలో శ్రీరాజరాజేశ్వరస్వామి కొలువై ఉన్న వేములవాడ పుణ్యక్షేత్రం రాజధాని హైదరాబాదు 160 కిలోమీటర్లు, కరీంనగర్ కు 36 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఈ క్షేత్రం పౌరాణికంగా, చారిత్రాత్మకంగా పలు విశిష్టతల కలిగివుంది. భాస్కర క్షేత్రంగా, హరిహర క్షేత్రంగా పిలుచుకునే ఈ క్షేత్రం గురించిన ప్రస్తావన భవిష్యోత్తర పురాణంలోని రాజేశ్వరఖండంలో ఉంది. అర్జునుడి మునిమనవడైన నరేంద్రుడు ఒక ఋషిని చంపడం వల్ల కలిగిన బ్రహ్మ హత్యా పాతకాన్ని వదిలించుకోవడానికి వివిధ ప్రాంతాలు తిరుగుతూ ఇక్కడికి చేరుకున్నాడు. ఇక్కడి ధర్మగుండంలో స్నానం చేస్తున్న నరేంద్రుడికి కొలనులో శివలింగం కనిపించిందట. దానిని అక్కడ ప్రతిష్ఠించి పూజించిన నరేంద్రుడికి శివుడు ప్రత్యక్షమై బ్రహ్మహత్యా పాతకం నుండి విముక్తి కలిగించాడు. ఆ శివలింగమే ఇప్పుడున్న మూలవిరాట్టని స్థలపురాణం ద్వారా తెలుస్తోంది. వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని పశ్చిమ చాళుక్యులు నిర్మించారు. దేవాలయానికి ఉత్తరాన ధర్మగుండం అనే కోనేరు ఉంది. గ్రామాన్ని ఆనుకుని ప్రవహించే వాగు ఈ కోనేటికి నీటి వనరు. ఇక్కడ శివపార్వతుల కళ్యాణం సందర్భంగా దేవాలయాన్ని సుందరంగా అలంకరిస్తారు. విద్యుత్ దీపకాంతులతో దేవాలయం దేదీప్యమానంగా వెలుగుతూ ఉంటుంది. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో వచ్చే భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తారు. ఇక్కడ కొలువై ఉన్న శ్రీ రాజ రాజేశ్వర స్వామిని రాజన్న అనీ భక్తులు ప్రేమగా పిలుచుకుంటారు. మూలవిరాట్టుకు కుడి పక్కన శ్రీ రాజ రాజేశ్వరీ దేవి, ఎడమ పక్కన శ్రీలక్ష్మీ సహిత సిద్ధి వినాయక విగ్రహాలు ఉంటాయి. ధర్మగుండం కోనేటిపై మూడు మండపాలు నిర్మితమయ్యాయి. మధ్య దానిపై ఈశ్వరుని విగ్రహం ప్రతిష్ఠితమయి ఉంటుంది. ధ్యాన ముద్రలో ఉన్న శివుని విగ్రహం చుట్టూ ఐదు శివలింగాలు ఉంటాయి. ఇక్కడ భక్తులు పవిత్రమైన గండ దీపాన్ని వెలిగించడం మరో ప్రత్యేకతగా చెప్పుకుంటారు. సూర్యుడు ఇక్కడ రాజరాజేశ్వర స్వామిని ఆరాధించాడట. అందుకే ఈ క్షేత్రానికి భాస్కర క్షేత్రమని పేరు వచ్చినట్లు చెబుతారు. అరణ్యవాసంలో ఉన్నప్పుడు శ్రీసీతారామ లక్ష్మణులు ఈ క్షేత్రాన్ని దర్శించి పూజలు చేశారట. అలాగే పంచపాండవులు కూడా ఇక్కడికి వచ్చి స్వామిని సేవించి వారి కృపకు పాత్రులైనట్లు స్థలపురాణం చెబుతోంది. అనారోగ్యాలు, ఇతర కష్టాల్లో ఉన్న మహిళలు అవి తీరాలని స్వామి వారికి మొక్కుకొని, అవి తీరాక జీవితాంతం బిక్షాటనే వృత్తిగా చేసుకొని, పార్వతిగా మహా శివునికే అంకితమై పోతారు. అలాంటి వారు ఈ ప్రాంతంలో వేల సంఖ్యలో ఉండడం ఇక్కడి ఇంకొక విశేషం.



## ఇరాన్ బీచ్‌లో 'బ్లడ్ రెయిన్'..

- రక్త ప్రవాహంలా సముద్రంలోకి చేరుతున్న వర్షపు నీరు
- ఎరుపు వర్ణంలోకి మారిన తీర ప్రాంతం

**ఇరాన్, తెలంగాణ ముచ్చట్లు :**

ఇరాన్‌లోని రెయిన్ బో ఐలాండ్‌లో రక్తంలా ఎర్రని రంగులో వర్షం కురిసింది. ఆకాశం నుంచి ధారగా కురుస్తున్న వర్షం అక్కడి కొండలపై చేరగానే ఎరుపు వర్ణంలోకి మారిపోతోంది. అది రక్తపు నీరులా ప్రవహించి సముద్రంలోకి చేరుతోంది. దీంతో బీచ్ మొత్తం ఎరుపు రంగులోకి మారి భయపెడుతోంది. ఏటా ఈ దృశ్యం చూసేందుకు లక్షలాదిగా పర్యాటకులు ఇరాన్‌లో వాలిపోతుంటారు. తాజాగా కొంత మంది టూరిస్టులు రెయిన్ బో ఐలాండ్ లో వర్షాన్ని ఎంజాయ్ చేశారు. ఎరుపు రంగులో రక్తాన్ని తలపించేలా పారుతున్న వరద నీటిలో గంతులు వేశారు. సముద్ర తీరంలోని గుట్టలపై పడిన వర్షం జలపాతంలా కిందకు దూకుతుంటే కేరింతలు కొట్టారు. ఈ ఎర్రని ప్రవాహాన్ని ఓ నెటిజన్ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో ఈ వీడియో వైరల్ గా మారింది. పకృతిలోని వింతలకు ఇదొక ఉదాహరణ అని, ఉన్నఫళంగా అక్కడికి చేరాలని ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. రెయిన్ బో ఐలాండ్ ప్రాంతంలో చాలా ఏళ్ల క్రితం ఓ అగ్ని పర్వతం ఉండేదని, దాని నుంచి వెలువడిన లావా చల్లారి ఈ దీవి ఏర్పడిందని ఇరాన్ చరిత్రకారులు చెబుతున్నారు. అక్కడి మట్టిలో ఐరన్ ఆక్సైడ్ కంటెంట్ చాలా అధిక మోతాదులో ఉంటుందని, వర్షపు నీరు రక్త వర్ణంలోకి మారడానికి కారణం ఇదేనని వివరణ ఇచ్చారు. ఈ అరుదైన దృశ్యాన్ని ప్రత్యక్షంగా చూసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు రెయిన్ బో ఐలాండ్‌కు వస్తుంటారని చెప్పారు.

## పోలీసులమని చెప్పి అక్రమ వసూళ్లు చేస్తున్న ముఠా అరెస్టు

**హుజూర్ నగర్, తెలంగాణ ముచ్చట్లు :**

పోలీసులమని చెప్పి బంగారు షాపుల యజమానుల నుంచి అక్రమంగా డబ్బులు వసూళ్ళకు పాల్పడుతున్న నలుగురిని పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు హుజూర్ నగర్ సిఐ చరమందరాజు తెలిపారు. హుజూర్‌నగర్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీనిధి జ్యువాలరి షాప్ యజమాని తుడిమల్ల నవీన్ కుమార్ కు ఈ నెల 8న పోలీసు డిపి ఉన్న ఫోన్ నెంబరు తో కుప్పం ఎస్ఐని మాట్లాడుతున్నాని ఫోన్ చేసి ఇక్కడ జరిగిన చోరీ సొత్తును మీ షాపులో అమ్మినట్లు నేరస్తులు ఒప్పుకున్నారని అది రికవరీ చేసి మీపై కేసు నమోదు చేసి జైలుకు పంపుతామని, అలా జరగకూడదంటే డబ్బులు పంపించాలని బెదిరించారు. దీంతో బయపడిన సదరు షాపు యజమాని రూ 10వేలు ఫోన్‌పే ద్వారా పంపించారు. కొద్దిసేపటి తరువాత తాను అటువంటి పనిచేయలేదని నిర్ధారించుకుని వచ్చిన బెదిరింపు కాల్ పై హుజూర్ నగర్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన ఎస్ఐ ముత్తయ్య నేరస్తులు ఉపయోగించిన సెల్ ఫోన్ ఆదారంగా దర్యాప్తు ప్రారంబించారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా శనివారం గోపాలపురం శివారులో వాహనాల తనిఖీ చేపట్టారు . రెండు ద్వి చక్ర వాహనాలపై హుజూర్ నగర్ వైపు వస్తున్న 4 గురిని అనుమానంతో ఆపి విచారించారు. పోలీసుల విచారణలో నల్లగొండ జిల్లా నిడమనూర్ గ్రామానికి చెందిన చింతలచెర్వు ప్రశాంత్ లారీ క్లీనర్, చింతలచెర్వు అక్షిత్ కుమార్, షేక్ ఇర్ఫాన్ పశువుల వ్యాపారం, నల్లగొండ కు చెందిన షేక్ వాజీద్‌లు ఈజీగా డబ్బులు సంపాదించాలానే ఉద్దేశ్యంతో ముఠాగా ఏర్పడ్డారు. గూగుల్ మ్యాప్‌లో బంగారం షాప్‌ల, యాజమానుల వివరాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. ఇంటర్ నెట్ నుంచి పోలీసుల ఫోటోలు సేకరించి వాటిని సెల్ నెంబర్లకు డిపిలుగా పెట్టుకుని .... ఏడాది కాలంగా పలువురు బంగారం దుకాణా దారులను బెదిరించి అక్రమంగా వసూళ్లకు పాల్పడ్డట్లు నేరం అంగీకరించారు . చింతలచెర్వు ప్రశాంత్ ఈ నెల మొదటి తేదీన తిరుమలగిరి గ్రామానికి చెందిన శివ కుమార్ జ్యుయలరీ షాపు యజమానికి ఫోన్ చేసి రాజంపేట్ ఎస్ఐ మాట్లాడుతున్నాని చోరీ సొత్తు కొన్నావు అని నీపైన కేసు కాకుండా ఉండాలంటే లక్ష రూపాయలు కావాలని బెదిరించాడు. దీంతో షాపు యజమాని రూ 52 వేలు ఫోన్ పేచేసినట్లు తెలిపారు. నిందితుల నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్ ఫోన్‌లు రూ 24,900 నగదు రికవరీ చేసి రిమాండుకు తరలించినట్లు సిఐ తెలిపారు. పోలీసులు, ప్రభుత్వాదికారులమని చెప్పి డబ్బులు డిమాండ్ చేస్తే పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని కోరారు. మీడియా సమావేశంలో శంభయ్య, నాగరమేష్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మెట్రోలో బెట్టింగ్ యాప్ ప్రకటనలపై నెటిజన్లు ఫైర్

- ఐపీఎస్ ఆఫీసర్ సజ్జనార్ కు విజ్ఞప్తి
- బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ పై సజ్జనార్ ట్విట్టర్ వార్
- మాజీ పోలీస్ బాస్ ట్వీట్లతో సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ల అరెస్టు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

మధ్యతరగతి కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెడుతున్న, ఆత్మహత్యలకు కారణమవుతున్న బెట్టింగ్ యాప్ లపై ఐపీఎస్ అధికారి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్విట్టర్ వార్ చేస్తున్న విషయం తెలిసిందే. బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న పలువురు సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై సజ్జనార్ మండిపడుతూ ట్వీట్లు పెట్టడంతో పోలీసులు స్పందించి పలువురిని అరెస్టు చేయడం జరిగింది. ట్విట్టర్ ద్వారా ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల మోసాలపై సజ్జనార్ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. బెట్టింగ్ ఆడి అప్పులపాలు కావొద్దని, జీవితాలను ఆగం చేసుకోవద్దని చెబుతున్నారు. ఈ క్రమంలోనే సజ్జనార్‌కు నెటిజన్లు కీలక విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రోలో ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రకటనలు తొలగించేలా చూడాలని కోరారు. 'ఎందరినో బలి తీసుకొని, ఎన్నో కుటుంబాలను ఆగం చేసిన ఈ బెట్టింగ్ మహమ్మారిపై, వాటిని ప్రమోట్ చేస్తున్న ఇన్ ఫ్లూయెన్సర్లపై చేస్తున్న పోరాటానికి మీకు ధన్యవాదాలు సార్. ఒకవైపు మీరు ఈ మాఫియాపై యుద్ధం చేస్తుంటే, మరోవైపు మన హైదరాబాద్ మెట్రోలో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రకటనలు ఇలా కనిపిస్తున్నాయి. ఇలాంటి ప్రకటనలకు హైదరాబాద్ మెట్రో ఎలా అనుమతిచ్చింది? దయచేసి దీనిపై చర్యలు తీసుకోగలరు' అంటూ తరుణ్ రెడ్డి అనే యూజర్ ట్విట్టర్ ద్వారా సజ్జనార్‌కు విజ్ఞప్తి చేశారు.



## డీకే అరుణ ఇంట్లోకి చొరబడ్డ దుండగుడు!

మొదటిపేజీ తరువాయి

ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆమె ఇంట్లో పోలీసులు, క్లూస్ టీమ్ తనిఖీలు చేపట్టారు. తనపై ఏదైనా కుట్రకు ప్లాన్ చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేస్తున్న డీకే అరుణ.. తన ఇంటికి భద్రత పెంచాలని కోరారు.

## దళిత స్పీకర్‌ను అవమానపరిచిన మాజీ మంత్రి







**పరకాల, తెలంగాణ ముచ్చట్లు :**

పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడా శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిన్న శాసనసభలో ఒక్క దళిత స్పీకర్‌ను అగౌరపరిచేలా వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా పరకాల బస్ స్టాండ్ కూడలిలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది ఏండ్ల పాలనలో మీ నాయకుడు కేసీఆర్ దళిత నాయకుడిని సీఎం చేస్తా అని చెప్పి చేయని చరిత్ర మీ పార్టీ దాని...మీరు చెయ్యని కుల గణన,ఎస్ సి కుల వర్గీకరణతో దళితులలో రాష్ట్ర ప్రభుత్వం పై పెరుగుతున్న ఆదరణ చూడలేక ఒక్క రాజ్యాంగ పదవిలో ఉన్న శబాపతి ని కించపరుస్తూ మీ దొర అహంకారని వెల్లకక్కుతూ ప్రభుత్వం పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్న మీకు ప్రజలు గత ఎన్నికల్లో తగిన బుద్ధిచేపరని అయిన మీరు మరలేదని ఇంకా అహకరని వీడని మీరు కాంగ్రేస్ ప్రభుత్వం ఒక్క దళిత బిడ్డను శాసనసభా కు అధిపతిని చేస్తే..ఓర్వలేక అతని పై అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని అన్నారు.. ఇకనైనా మీరు మరకపోతే మిమ్ములను దళిత సంఘాలు నియోజకవర్గంలో తిరుగానియారని అన్నారు.. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ,కుంకుమేశ్వర అలయకమిటి చైర్మన్ కొలుగురి రాజేశ్వర్ రావు,సమన్వయకమిటి సభ్యులు పంచగిరి జయ్యమ్మ, చిన్నల గౌనాద్,రంజాన్ అలీ,ఏకు రాజు,మార్క రఘుపతి,పసుల రమేష్,పసుల విజయ,ఒంటెరు శ్రవణ్,పోరండ్ల వేణు,గడ్డం శివ, దుబాసి వెంకట స్వామి, బొచ్చు రవి,గొట్టె రమేష్,తో పాటు కాంగ్రేస్ పార్టీ పట్టణ కమిటీ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దమందడి ప్రెస్ క్లబ్ సభ్యులు



- ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ బృందంతో ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ ఎమ్మెల్యే మేఘా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రెస్ క్లబ్ సభ్యులను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పెద్దమందడి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కు భవనానికి స్థలం కావాలని కోరగా... ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రొసీడింగ్స్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బండి రాజు, గౌరవ సలహాదారులు వెంకట్ గౌడు, కార్యదర్శి శివకుమార్ చారి, కార్యవర్గ సభ్యులు రామ్ నరేష్, అశోక్ కుమార్ కృష్ణ, బజా రాజశేఖర్, వెంకటేష్ గౌడ్, నాగరాజు, కృష్ణ పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# స్టేషన్ ఘనపూర్‌లో ముందస్తు అరెస్టులు

- బీఆర్ఎస్ నేతల నిరసన

**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు:** స్టేషన్ ఘనపూర్‌లో ఆదివారం జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య సహా బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కీలక నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.

**హౌస్ అరెస్టుకు గురైన తాటికొండ రాజయ్య**

సీఎం రేవంత్ రెడ్డి సభలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు, పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా, బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ కార్యక్రమాన్ని అడ్డుకునే అవకాశం ఉందని భావించి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను హౌస్ అరెస్ట్ చేశారు.

**మండలాల వ్యాప్తంగా అరెస్టులు**

కేవలం రాజయ్యనే కాక, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బీఆర్ఎస్ నేతలను తెల్లవారుజామునే అరెస్ట్ చేసి మడికొండ, హన్మకొండ పోలీస్ స్టేషన్లకు తరలించారు. బీఆర్ఎస్ శ్రేణులు దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, పోలీసుల తీరును నిరసించారు.

**"ఇది ప్రజాస్వామ్యానికి కలంకం"**

**-రాజయ్య విమర్శ**

తమను ముందస్తుగా అరెస్ట్ చేయడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రశ్నించే హక్కు ప్రతి పక్షాలకు ఉంది. కానీ, ముందస్తుగా అరెస్టులు చేసి, అప్రజాస్వామికంగా వ్యవహరి ంచడం దారుణం," అంటూ రాజయ్య మండిపడ్డారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ విమర్శలు**

బీఆర్ఎస్ నేతలు కూడా పోలీసుల తీరును తప్పుబడుతూ, ఇది అధికార దుర్వినియోగానికి నిదర్శనమని పేర్కొన్నారు.

"ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం ప్రాథమిక హక్కు. బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి సభను నిరసన రహితంగా నిర్వహించాలనుకోవడం అనైతికం,' అంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పించారు. పరస్పర ఆరోపణలతో వేడెక్కిన స్టేషన్ ఘనపూర్ రాజకీయ వాతావరణం ఇక స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ రాజకీయాలు ఈ ఘటనతో మరింత వేడెక్కాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఆల్రెడీ కోల్డ్ వార్ నడుస్తున్న వేళ, ముఖ్యమంత్రి సభ నేపథ్యంలో జరిగిన ఈ అరెస్టులు, భవిష్యత్‌లో మరిన్ని రాజకీయ దుమారం రేపే అవకాశాన్ని కల్పిస్తున్నాయి.





# గిరిజనులు , దళితులు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో కోటా కంటే ఎక్కువ ఇళ్లు





**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:** గిరిజనులు, దళితులు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో కోటాకంటే ఎక్కువ ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని తెలంగాణ రెవె న్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి ఇల్లందు మండలంలోని పుబెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్‌తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ ఇళ్లు అని... ఇందిరమ్మ ఇళ్లు అంటేనే కాంగ్రెస్ అని పేర్కొన్నారు. మార్చి చివరిలోగా యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 119 నియోజక వర్గాల్లో నియోజక వర్గానికి 3,500 ఇళ్లు ఇచ్చే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. వీటిలో గిరిజనులు,

దళితులు అధికంగా ఉన్న నియో జకవర్గాల్లో కోటా కంటే ఎక్కువ ఇళ్లు ఇస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 4,50,000 లక్షల ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పక్షాల కాకిగోలలకు ఇక్కడ ఎవరూ అదిరేది లేదని స్పష్టం చేశారు. తొలి విడతలో పేదవా ళ్ళల్లో బహుపేద వాళ్లకు ఇస్తున్నామని విడతల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## స్టేషన్ కాంగ్రెస్‌లో సంక్షోభం..

# రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి మౌనం?

మొదటిపేజీ తరువాయి

ఆదివారం స్టేషన్ ఘనపూర్‌లో జరిగిన సిఎం బహిరంగ సభలో నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిరకు ఆహ్వానం అందకపోవడం పార్టీలో గందరగోళ పరిస్థితిని తెచ్చి పెట్టింది. నిబద్ధత కలిగిన కాంగ్రెస్ నేతలకు ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ స్పష్టం చేసినప్పటికీ, ఇందిరను సభకు పిలవకపోవడంపై మహిళా కార్యకర్తలు సహా కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.

**ఇందిరకు అన్యాయం జరుగుతోందా...?**

కాంగ్రెస్ కష్టకాలంలో పార్టీని నమ్ముకుని పని చేసిన నేతల్లో సింగపురం ఇందిర ఒకరు. గత పదిహేనేళ్లుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పని చేస్తూ, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ బలం ఉన్న ప్రాంతంగా నిలబెట్టారు. 20 18, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆమె, మొదటిసారి 62,000 పైగా ఓట్లు సాధించారు. 20 23లో బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి చేతిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయి నప్పటికీ, కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉన్నా యని నిరూ పించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, సింగపురం ఇందిరకు కనీసం నియోజక వర్గంలో సముచిత గౌరవం కూడా ఇవ్వకుండా, స్టేషన్ ఘనపూర్ బహిరంగ సభలో చోటివ్వకపోవడం కాంగ్రెస్ కార్యకర్తలకు షాక్‌కు గురిచేసింది.

**మీనాక్షి నటరాజన్ నిర్ణయాలు- మాటలకే పరిమితమా?**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్‌గా మీనాక్షి నటరాజన్ బాధ్యతలు చేపట్టిన తర్వాత, పార్టీ ప్రక్షాళన పేరుతో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకు న్నారు. ముఖ్యంగా తీన్మార్ మల్లన్నను పార్టీ నుండి సస్పెండ్ చేయడం, టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో పార్టీ నాయకత్వాన్ని మూడు విభాగాలుగా వర్గీకరించడం వంటి చర్యలు ఆమె స్ట్రిక్ట్ లీడర్‌గా పేరును తెచ్చాయి.

1. మొదటి నుంచి పార్టీలో ఉన్నవారు
2. ఎన్నికలకు ముందు పార్టీలో చేరినవారు
3. అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలో చేరినవారు

పార్టీలో మొదటి నుండి ఉన్న వారికి ప్రాధాన్యత కల్పిస్తామని మీనాక్షి నటరాజన్ ప్రకటించి నప్పటికీ, స్టేషన్ ఘనపూర్‌లో ఆ మాటలు ఆచరణలోకి రాలేదని నాయకులు విమర్శిస్తున్నారు. ఇదే నిజమైతే, పార్టీని కష్టకాలంలో నిలబె ట్టిన వారిని పక్కనపెట్టడ ఎంత వరకు సమంజ సం?

**కడియం శ్రీహరి తనయకు లైన్ క్లియర్ చేస్తున్నారా?**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఇప్పుడిప్పుడే రాజకీయ సమీకరణాలు మారుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఇటీవల బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి తన కుమార్తె ఎంపీ కడియం కావ్య కోసం భవిష్యత్తులో లైన్ క్లియర్ చేసేందుకు సింగ పురం ఇందిరను పక్కన పెట్టించారని స్థానికంగా చర్చ జరుగుతోంది. కడియం శ్రీహరి తన కూతురిని ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయించి, గెలిపించుకున్నారు. ఇప్పుడు స్టేషన్ ఘనపూర్‌లో బలమైన పాత క్యాడర్‌ను పక్కన పెట్టి తన కుటుంబాన్ని మరింతగా స్థిరపర్చుకోవాలనే వ్యూహంలో భాగంగానే ఇందిరను బహిరంగ సభకు పిలవకుండా చేసినట్లు అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి.

**ఉప ఎన్నికలు తప్పవా?**

ఈ రాజకీయ పరిణామాల నేపథ్యంలో, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు రావచ్చనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఇప్ప టికే ప్రజల్లో ఈ అంశంపై చర్చ సాగుతోంది. బిఆర్ఎస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచినా కడియం శ్రీహరి తన కుమార్తె కడియం కావ్య భవిష్యత్ కోసం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కడియంతో పాటు పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బిఆర్ఎస్ పార్టీ కోర్టును ఆశ్రయించింది. పార్టీ పిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని అత్యున్నత న్యాయ స్థానాన్ని కోరింది. త్వరలోనే పార్టీ పిరాయించిన స్థానాల్లో ఉపఎని ్నకలు ఖాయమని స్వయంగా మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ఇటీవల జరిగిన పలు సమావేశాల్లో చెప్పడం చూస్తే ఉపఎన్నికలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఘనపూర్‌లో ఇందిరకు ప్రాధాన్యత లేకపోవడం, కొత్తగా వచ్చిన నేతలకు అధిక స్థానం ప్రాధానత్య కల్పిం చడం వెనుక కాంగ్రెస్ భవిష్యత్తు వ్యూహం ఏమిటి? పార్టీ శ్రేణుల అభిప్రాయాన్ని పక్కన పెట్టి, కొత్తగా చేరిన నేతలను ఆదరించడం వల్ల కాంగ్రెస్‌లో మరిన్ని విభేదాలు తలెత్తే అవకాశం ఉందా? అనే ఆసక్తి రేపుతున్నాయి.

**మొత్తానికి స్టేషన్ కాంగ్రెస్‌లో ....!**

స్టేషన్ ఘనపూర్‌లో జరిగిన ముఖ్యమంత్రి సభ కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న విభేదాలను బయట పెట్టినట్లు కనిపిస్తోంది. మీనాక్షి నటరాజన్ ఇంచార్జ్‌గా వచ్చినప్పటి నుండి మార్పులపై ఆశలు పెట్టుకున్న కాంగ్రెస్ శ్రేణులు, ఇప్పుడు ఆ మార్పులు నిజంగా కార్యకర్తలకు ప్రయోజనం కలిగించేవేనా? లేక అధికారం కోసం కొత్తగా పార్టీలో చేరిన వారికే అవకాశాలు కల్పిస్తారా? అనే ప్రశ్నలు నెలకొన్నాయి. కాంగ్రెస్ భవిష్యత్తు నిర్ణయాలను పరిశీలిస్తే, అసలు పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యమా? లేక వ్యక్తిగత ప్రయోజనాలకు అవకాశం కల్పించడమే లక్ష్యమా? అన్నది మరికొంత కాలం రాజకీయంగా ఆసక్తి కరంగా మారే అంశమని చెప్పవచ్చు.





## ఇందిరమ్మ ప్రభుత్వంలో

# విద్య, వైద్యానికి పెద్ద పీట

**- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు :** ఇందిరమ్మ ప్రభుత్వంలో విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇల్లందు పట్టణం జేకే కాలనీలో కొత్తగా మంజూరైన 100పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు పాలించి పేదలకు ఎటువంటి న్యాయం చేయలేదని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ చేస్తుంటే చూసి ఓర్వలేక కాకిగోల చేస్తుందని తెలిపారు. వారి విమర్శలు తిప్పికొట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే ఇల్లందులో రూ.35కోట్లతో 100పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంఖుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా విద్యకు ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో భాగంగా 58నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి రూ.200కోట్ల చొప్పున మొత్తం 11,600కోట్లను కేటాయించుకోని ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో అన్ని నియోజకర్గాల్లోనూ ఈ స్కూల్స్‌కి శంకుస్థాపన చేసుకోవడం జరుగుతుందన్నారు.

## డీకే అరుణ ఇంట్లోకి

# చొరబడ్డ దుండగుడు!

మొదటిపేజీ తరువాయి

ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆమె ఇంట్లో పోలీసులు, క్లూస్ టీమ్ తనిఖీలు చేపట్టారు. తనపై ఏదైనా కుట్రకు ప్లాన్ చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేస్తున్న డీకే అరుణ.. తన ఇంటికి భద్రత పెంచాలని కోరారు.

# దిష్టి బొమ్మలు దహనం



**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు:** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి దిష్టి బొమ్మలను కాంగ్రెస్ నగర అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభా మర్యాదను మంటగలిపారని విమర్శించారు. గతంలో ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌ను అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారన్నారు. లోక్‌సభ స్పీకర్‌గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదని విమర్శించారు. ఆనాడు సిరిసిల్ల నియోజక వర్గం నేరెళ్ల గ్రామ దళిత కుటుంబానికి చెందిన వారు ఇసుక లారీల టైర్ల కింద పడి మరణిస్తే ఆ కుటుంబాలను పరామర్శించడానికి మీరాకుమార్ నేరెళ్లకు వెళితే అరెస్ట్ చేశారని అన్నారు. అనేక రకాలుగా దళితులపై బీఆర్ఎస్ నాయకులు అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా వారి దిష్టి బొమ్మలు దహనం చేశామని తెలిపారు. ఇప్పటికయినా పద్ధతి మార్చుకోకపోతే బీఆర్ఎస్ నాయకులను తరిమికొట్టే రోజు వస్తుందని నరేందర్‌రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తుమల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్, నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఆకారపు ఆకారపు భాస్కర్‌రెడ్డి, కర్ర రాజశేఖర్, గడ్డం విలాస్‌రెడ్డి, సమద్ నవాబ్, దండి రవీందర్, గంట శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మీకు రాజ్యాంగం అంటే విలువలేదు,గవర్నర్ అంటే గౌరవం లేదు

**- ప్రజలు పక్కనబెట్టిన పద్ధతుల్లో మార్పు రాకుంటే ఎలా..**

**-దొర అహంకారాల పోకడలకు నిదర్శనం జగదీశ్ రెడ్డి వాక్యాలు.. వ్యతిరేకించాల్సిన కేటీఆర్,హరీష్ సమర్ధించడంలో అర్ధం ఎంటి..**

**-అసెంబ్లీ చైర్ పట్ల,దళిత ప్రజా ప్రతినిధుల బిఆర్ఎస్ ఎమ్మెల్యే అహంకారపు మాటలు సమర్ధిస్తున్నారా..**

**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసిన ఎమ్మెల్యే నాయిని..**

**- కేటిఆర్,జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేసి, నిరసన తెలిపిన కాంగ్రెస్ నేతలు..**




**హనుమకొండ , తెలంగాణ ముచ్చట్లు**

అసెంబ్లీలో స్పీకర్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిపై సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం అని,దళిత ప్రజా ప్రతినిధుల పట్ల చులకన భావంతో మాట్లాడిన జగదీశ్ రెడ్డి వాక్యాలను సమర్పిస్తున్న కేటిఆర్,హరీష్ రావు ఆంతర్యంలో దళితల పట్ల చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి .ఆదివారం టీపీసీసీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డి పాల్గొన్నారు.పార్టీ కార్యాలయం నుంచి అశోక జంక్షన్ వరకు ర్యాలీగా వచ్చి కేటిఆర్,జగదీశ్‌రెడ్డి దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కనీస ప్రతిపక్ష పాత్ర పోషించడం కూడా రావడం లేదన్నారు,ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన బీసీ కులగణన సర్వేలో కేసీఆర్,కేటిఆర్,హరీష్ రావు పాల్గొనలేదని విమర్శించారు.రాజ్యంగా బద్దమైన పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.ప్రజా ప్రభుత్వ పాలనకు సలహాలు ఇవ్వాల్సింది పోయి సోషల్ మీడియా వేధికగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని మండి పడ్డారు.సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి కుటుం బాన్ని సైతం తమ రాజకీయ లబ్ధి కోసం సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ధ్వజ మెత్తారు.మీడియా ముసుగులో డబ్బులకు అమ్ముడు పోయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.దొంగ యూట్యూబ్ ఛానల్‌ల ద్వారా అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యాకారులుగా చెప్పుకుని శవాల మీద పేలాల రాజకీయం చేస్తున్నారని అన్నారు.

మీ పదేళ్ల కాలం లో తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించారు, ఉద్యమకారులను,వరంగల్ జిల్లా అభివృద్ధిని విస్మరించిన మీరు అధికారం పోగానే లౌక్యం కోల్పోయి మాట్లాడుతున్నారని, మీ ఊకదంపుడు ఉపన్యాసాలకు ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.అసెంబ్లీలో బిఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఏకవచన సంబోధన మీరు సమర్ధిస్తారా అని ప్రశ్నించారు. కెసిఆర్, కేటిఆర్‌కి మొదటి నుంచి బడుగు బలహీన వర్గాల పట్ల,బడుగు బలహీన ప్రజా ప్రతినిధుల పట్ల చిన్న చూపే ఉందని అన్నా రు. జగదీశ్ రెడ్డి సస్పెండ్ చేస్తే కేటిఆర్, హరీష్ రావులు ధర్నా దిగడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతిని ధులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రాములమ్మ దూకుడు షురూ...

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

రాజకీయాల్లో శాశ్వత శత్రవులు, శాశ్వత మిత్రులు వుండరు. ప్రస్తుత రాజకీయాల్లో ఎవరు, ఎప్పుడు ఏ పార్టీ వైపు మారుతారో చెప్పడం కష్టమే. అలా ఉన్నాయి రాజకీయాలు కూడా. కేవలం తెలుగు రాష్ట్రాలకు మాత్రమే పరిమితం కాలేదు. దేశవ్యాప్తంగా ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. కాకపోతే తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. తెలంగాణ కాంగ్రెస్‌లో ఫైర్ బ్రాండ్ విజయశాంతి. దాదాపు 15 ఏళ్ల తర్వాత ఆమె పదవి అందుకున్నారు. అంతకుముందు టీఆర్ఎస్ తరపున మెదక్ నుంచి ఎంపీగా గెలుపొందారు. మారిన రాజకీయాల నేపథ్యంలో గత ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో అడుగుపెట్టారు. స్టార్ క్యాంపెయిన్‌గా చాలా నియోజకవర్గాలను తిరిగారు. ఎమ్మెల్యే కోటాలో ఆమెకు ఎమ్మెల్సీ సీటు ఇచ్చింది కాంగ్రెస్.రాములమ్మ సేవలు ఎమ్మెల్సీగా కాకుండా మరింత విస్తృతం చేయాలని పార్టీ పెద్దలు ఆలోచన చేస్తున్నారట. ఈ క్రమంలో విజయశాంతికి హైకమాండ్ కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు ఓ వార్త హంగామా చేస్తోంది. రేవంత్ కేబినెట్‌లో చోటు కల్పించబోతున్నట్టు తెలుస్తోంది. కేబినెట్‌లోకి తీసుకున్న తర్వాత ఆమెకి ఏ పదవి ఇస్తారనే దానిపై రకరకాలుగా ప్రచారం సాగుతోంది.రేవంత్ కేబినెట్‌లో దాదాపు ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఏడాదిగా వాటిని భర్తీ చేస్తారని ప్రచారం సాగింది. ఇప్పటివరకు పెండింగ్‌లో పడుతూ వస్తోంది. కేబినెట్ విస్తరణలో రాములమ్మతోపాటు మిగతా నేతలకు పదవులు ఇస్తారని అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విజయశాంతికి మంత్రి పదవిని ఇవ్వడం ద్వారా పార్టీకి అడ్వాంటేజ్ అవుతుందని హైకమాండ్ లెక్కలు వేస్తోంది. ఏకగ్రీవంగా విజయశాంతి ఎన్నికైనట్టు ప్రకటించగానే విజయశాంతి. బీజేపీతోపాటు బీఆర్ఎస్‌పై ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీ ఏం చేసింది.. గతంలో కేసీఆర్ ఏమి చేశారు? మొత్తం గుట్టు విప్పి బయటపెట్టారు. ఈ రెండు పార్టీలకు తాను సేవలు అందించానని, సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే పార్టీ నుంచి బయటకు రావాల్సి వచ్చిందన్నారు. తాను ఎమ్మెల్సీ అయినందుకు ఎందుకు బాధపడుతున్నారో తనకు అర్ధం కావడం లేదన్నారు.ప్రస్తుతం రాములమ్మ వ్యవహారశైలిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జాగ్రత్తగా గమనిస్తున్నారు. ఆమె మాట్లాడిన ప్రతీ మాటను గమనిస్తున్నారు. గతంలో జరిగిన విషయాలు ఆమె బయట పెట్టడంతో ప్రస్తుతానికి ఆ పార్టీ నేతలు నోరు మెదపలేదు. ఎందుకంటే గతంలో ఏం జరిగిందో ఇప్పుడున్న నేతల్లో కొంతమంది మాత్రమే తెలుసు.అసెంబ్లీ సమావేశాల తర్వాత పార్టీ నేతలతో సమావేశం కావాలని నిర్ణయించారట కేసీఆర్. దీనిపై ఆ పార్టీ నుంచి ఓ ఫీలర్ బయటకు వచ్చింది. విజయశాంతికి ఏ విధంగా చెక్ పెట్టాలని దానిపై వ్యూహ రచన చేస్తున్నారట. ఆమెని కంట్రోల్ చేయకుంటే పార్టీకి ఇబ్బందులు తప్పవని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఏడాది సీఎం రేవంత్‌రెడ్డి దూకుడుగా వెళ్లారు. సెకండ్ ఇయర్ రాములమ్మ వంతు కానుంది. జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నారు కారు పార్టీ నేతలు. ఈమెని ఎదుర్కోవడం అంత ఈజీ కాదన్న రీసౌండ్ కారు పార్టీలో అప్పుడే మొదలైపోయింది. మొత్తానికి రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి.

# రైతులు తిరగబడితే కాంగ్రెస్ సర్కారు గల్లంతే



**రాజన్న సిరిసిల్ల జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**

రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడంతో పాటు, వారి నోట్లో మట్టికొట్టే విధంగా వ్యవహరిస్తోందని, రైతులు తిరగబడితే కాంగ్రెస్ సర్కారు గల్లంతవుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ధ్వజమెత్తారు. రంగనాయకసాగర్ ఎల్ఎం6 కెనాల్ కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్‌లో రిలేనిరాహారదీక్ష చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అంతకు ముందు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్నా సాగునీళ్ళు లేక రైతులు భూములను పడావుపెట్టి అడ్డామీది కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని, కాల్వ కోసం రైతుల పోరాటం న్యాయమైందని, ఎల్ఎం 6 కెనాల్ తవ్వేంత వరకు రైతుల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. కాల్వ నిర్మాణం కోసం కనీసం రూ.10 కోట్లు ఖర్చుపెట్టలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. రైతు రుణమాఫీ పూర్తి కాలేదని, ఇంకా రూ.10 వేల కోట్లు మిగిలి ఉందని, రైతు భరోసా ఊసేలేదని, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల హామీని ప్రభుత్వం విస్మరించిందన్నారు. మహిళలకు రూ.2500లు, దళితులకు రూ.12లక్షల హామీ మట్టిలో కలిసిపోయిందని, 2 లక్షల ఉద్యోగాల ఇస్తామని ఇప్పటి వరకు చడీ చప్పుడు లేదన్నారు. హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ పతనం తప్పదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచెయ్యి చూపుతున్నదని, కాజీపేటలో రైల్వేకోచ్ ప్రాక్టరీ ఊసేలేదని, బయ్యారం ఉక్కుకర్మాగారంపై నోరుమెదపడం లేదని మండిపడ్డారు. డీలిమిటేషన్ ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు ఎంపీ సీట్లు పెంచడంలో కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసేలా ఉందని, ఉత్తరాది రాష్ట్రాలకు ఎంపీ సీట్లు పెంచేలా మేలు చేస్తోందన్నారు. ఈ నెలాఖరు వరకు ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, పరిష్కరించకుంటే ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు స్కైలాబ్ బాబు, నర్సయ్య, పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష

**నల్లగొండ, తెలంగాణ ముచ్చట్లు :**

వేసవిలో జిల్లాలో సాగు, తాగునీరు, విద్యుత్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లాలో సాగునీటి సౌకర్యంతోపాటు సుమారు లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, ఫలితంగా విద్యుత్‌కు డిమాండ్ సైతం పెరిగిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని సాగు, తాగునీరు, విద్యుత్ ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది వరి దిగుబడి భారీగా వచ్చే అవకాశం ఉన్నందున ఐకేపీ కేంద్రాల్లో ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, టార్పాలీన్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. వ్యవసాయశాఖకు 80 క్లస్టర్లు, ఏఈఓ పోస్టులు మంజూరు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి మంత్రి దృష్టికి తీసుకురాగా, వ్యవసాయశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో ఫోన్‌లో మాట్లాడి క్లస్టర్లను మంజూరు చేయాలని కోరడంతో అందుకు ఆయన సమ్మతించారు. నెలలోపు క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి ప్రకటించారు. నల్లగొండ పట్టణంతో పాటు, గ్రామాల్లో ఎలాంటి విద్యుత్ కోతలు ఉండవద్దన్నారు. వచ్చే నెల 1 లేదా 2న రూ.36 కోట్లతో నిర్మించనున్న కలెక్టర్ కార్యాలయ అదనపు భవనాల నిర్మాణాలకు, 15 విద్యుత్ సబ్‌స్టేషన్లు, మాడుగులపల్లి పోలీసస్టేషన్ భవనం, ఇతర కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నట్టు తెలిపారు. జిల్లా కేంద్రంలో కొత్త పోలీస్ క్వార్టర్ల నిర్మాణానికి అనుమతి రానున్నదని, డీఎస్పీ కార్యాలయం మంజూరైనందున శంకుస్థాపన చేస్తామన్నారు. రూ. 520కోట్లతో మంజూరైన బైపాస్ రోడ్డుకు టెండర్లు పూర్తయ్యాయని తెలిపారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎమ్మార్పీ, ఎస్–ఎల్‌బీసీ హైలెవెల్ కెనాల్ ద్వారా అందిస్తున్న సాగునీరు, పంటల పరిస్థితి, తాగునీరు, విద్యుత్, తదితర అంశాలను మంత్రికి వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, ట్రాన్స్‌కో ఎస్ఈ వెంకటేశ్వర్లు, వ్యవసాయాధికారి శ్రవణ్, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మంత్రి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ‘ప్రజావాణి’ నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. రైతు సంక్షేమానికి ప్రభు త్వం పెద్దపీట వేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం కనగల్ మైలసముద్రం చెరువుతో పాటు ఏఎమ్మార్పీ డిస్ట్రిబ్యూటరీ–25 పరిధిలోని 6–ఎల్ మైనర్ కాల్వను ఆయన పరిశీలించి రైతులతో

ముఖాముఖి మాట్లాడా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఏఎ మ్మార్పీ కింద 2.20లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా, ప్రస్తుతం 2.15లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతోందన్నారు. ఆయకట్టు చివరి వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. మండల పరిధిలోని ఏఎమ్మార్పీ మైనర్ కాల్వలను రైతుల కోరిక మేరకు రూ.90లక్షలు సొంత నిధులతో పనులను చేపట్టి పూర్తిచేయించానన్నారు. రైతు లు వ్యవసాయ క్షేత్రాల్లో ఫామ్‌పాండ్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వ, డిస్ట్రిబ్యూటరీల ఆధునీకరణ, లైనింగ్ పనులకు రూ.1,000కోట్లతో త్వరలో ప్రభుత్వం టెండర్లు పిలవనుందని తెలిపారు. పొనుగోడు, నర్సింగ్‌భట్ల, కంచనపల్లి, బక్కసాయికుంట ఎత్తిపోతల పథకాలకు ఈనెల 28న శంకుస్థాపన చేస్తానన్నారు. కార్యక్రమంలో అధికారులతోపాటు మాజీ జడ్పీటీసీలు నర్సింగ్ శ్రీనివాసగౌడ్, మందడి రాంచంద్రారెడ్డి, గడ్డం అనూపరెడ్డి, భిక్షంయాదవ్, గోలి జగాల్‌రెడ్డి, నర్సింగ్ కృష్ణయ్యగౌడ్, మురళిగౌడ్, భారతివెంకన్న, వెంకట్‌రెడ్డి, రాజురెడ్డి, దిలీపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఆయకట్టు చివరి వరకు సాగునీరు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మామిడాల గ్రామ చెరువును ఆయన పరిశీలించారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in